ఆలేరుకు వంద పడకల ఆసుపత్రి ఎక్కడా? 3

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

నార్కెట్ పల్లి-అద్దంకి హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు డిఎస్పీ పర్యవేక్షణలో చర్యలు

➤ మిగతా 2వ పేజిలో..


సూర్యాపేట | శనివారం | 07-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 195 | పేజీలు: 4 | వెల: రూ.1/-


# వరదలతో దెబ్బతిన్న రాష్ట్రాలకు కేంద్రం చేయూత

- విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్ల సాయం
- సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు సిఎం రేవంత్ వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్6( నిజం చెపుతాం న్యూస్ )

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అతలాకుతలం అయిన తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలకు కేంద్ర ప్రభుత్వం భారీ సాయం ప్రకటించింది. విపత్తు నిర్వహణ నిధి నుంచి రూ.3,448 కోట్లను కేంద్రం కేటాయించింది. తక్షణ సహాయం అందించడానికి ప్రక్రియ జరుగుతోందని, ఈ నిధుల్లో కేంద్రం వాటా కూడా ఉందని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. రెండు రాష్ట్రాల్లో సంభవించిన వరదల సహాయ కార్యక్రమాలకు నిధులు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇవాళ శుక్రవారం తెలంగాణలోని వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. సామాన్య ప్రజలు, రైతులతో సమావేశమై సమస్యలపై చర్చించారు. అంతకు ముందు ఆయన ఆంధ్రప్రదేశ్‌లో కూడా పర్యటించారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సమర్థతతో పని చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి పూర్తి మద్దతు ఇస్తుందని ప్రకటనలో శివరాజ్ సింగ్ చౌహాన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరద నష్టం తీవ్రంగా ఉందని, తక్షణ సాయంతో పాటుశాశ్వత పునరుద్ధరణ పనులకు తగిన నిధులు కేటాయించాలని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరదల వల్ల సుమారు 5,438 కోట్ల నష్టం జరిగినట్టు ప్రాథమికంగా అంచాన వేసినట్టు వివరించారు. ఎస్‌డీఆర్ఎఫ్ నిధుల విడుదల విషయంలో మార్గదర్శకాలను సడలించాలని కోరారు. సచివాలయంలో



కేంద్ర మంత్రికి వరద ప్రభావం, నష్టాన్ని ముఖ్యమంత్రి, అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఎలాంటి సాయం చేస్తారో తెలంగాణకూ అదే స్థాయిలో చేయాలని, రెండు రాష్ట్రాలనూ ఒకే విధంగా చూడాలని సీఎం కోరారు. పలు జిల్లాల్లో ఒక్క రోజే 40 సెం.మీ వర్షంకురిసిందని, వరద ప్రభావిత జిల్లాల్లో పరిస్థితి దారుణంగా ఉందని సీఎం చెప్పారు. రహదారులు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని.. రాకపోకలు స్తంభించాయని సీఎం తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని.. పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని వివరించారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నట్లు కేంద్ర మంత్రికి సీఎం చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీఎస్ శాంతికుమారి వివిధ శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఇవాళ తెలంగాణలో వరద నష్టంపై సచివాలయంలో కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌తో సీఎం రేవంత్ రెడ్డి, అధికారుల సమావేశం ముగిసింది. రాష్ట్రంలో జరిగిన వరద ప్రభావిత ప్రాంతాల దృశ్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా వివరించారు. పలు జిల్లాల్లో ఒకే రోజు అత్యధికంగా 40 సెం.మీ వర్షం కురిసిందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత జిల్లాలోని గ్రామాల్లో పరిస్థితి దారుణంగా ఉందని వివరించారు. ఇక రోడ్లు, ఇళ్లు, బ్రిడ్జిలు పూర్తిగా దెబ్బతిన్నాయని, రాకపోకలు స్తంభించాయని ఆయన తెలిపారు. తక్షణ సాయంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున బాధిత కుటుంబాలకు రూ.10వేలు పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభావిత ప్రాంతాల్లో తీవ్ర పంట నష్టం జరిగిందని, పొలాలన్నీ రాళ్లు, ఇసుక మేటలతో నిండిపోయాయని అధికారులు పరిస్థితిని వివరించారు.


వినాయక చవితి శుభాకాంక్షలు



పాఠకులకు, ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు
వినాయకచవితి
శుభాకాంక్షలు

వినాయక చవితి సందర్భంగా మా కార్యాలయానికి సెలవు ఉంటుంది..
కావున ఆదివారం సంచిక వెలువడదు.. పాఠకులు గమనించగలరు..
నిజం చెపుతాం ఎడిటర్ కామళ్ల కాంతయ్య


# పిసిసి చీఫ్‌గా మహేశ్ కుమార్ గౌడ్

**కాంగ్రెస్ అధిష్టానం ప్రకటన**



న్యూఢిల్లీ,సెప్టెంబర్6(( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుడిగా సీనియర్ నేత మహేష్ కుమార్ గౌడ్‌ను అధిష్టానం ఖరారు చేసింది. ఈ మేరకు ఏఐసీసీ శుక్రవారం కీలక ప్రకటన చేసింది. ఈ మేరకు పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. ఇక ఇంతకాలం టీపీసీసీ చీఫ్‌గా అద్భుతంగా పనిచేసిన రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నామని ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ప్రస్తుతం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఎమ్మెల్సీగా కూడా ఉన్నారు. కాగా మహేష్ కుమార్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతగా ఉన్నారు.తెలంగాణ నాలుగవ టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నిలిచారు. ప్రస్తుతం ఆయన ఎమ్మెల్సీగా ఉన్నారు. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఎన్ఎస్‌యూఐ నుంచి ఆయన పార్టీలో ఎదిగారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2013 , 2014లో వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. ఇక 2014లో నిజామాబాద్ అర్బన్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. కరాటే అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కూడా ఆయన ఉన్నారు.



# తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి

- జిట్టా మరణవార్తతో సిఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి
- నివాళి అర్పించిన హరీష్ రావు..జగదీశ్ రెడ్డి, కోమటిరెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణలో మలి దశ ఉద్యమంలోనే కాకుండా నాటి టీఆర్ఎస్ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించిన జిట్టా బాలకృష్ణ శుక్రవారం ఉదయం కన్నుమూశారు 52 ఏళ్ల బాలకృష్ణ... కొంత కాలంగా బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నారు. కొన్ని రోజుల క్రితమే జిట్టా బాలకృష్ణ ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలోనే చికిత్స పొందుతూ ఉదయం కన్నుమూశారు.బ్రెయిన్ ఇన్‌ఫెక్షన్‌తో బాధపడుతున్న జిట్టా బాలకృష్ణారెడ్డి.. గత కొంతకాలంగా సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం ఉదయం ఆయన తుదిశ్వాస విడిచారు. దీంతో ఆయన భౌతిక కాయాన్ని కుటుంబ సభ్యులు భువనగిరికి తరలించారు. భువనగిరిలోని మగ్గంపల్లి రోడ్డులో ఆయనకి ఉన్న ఫామ్‌హౌస్‌లో అంత్యక్రియలు జరిగాయి. జిట్టా బాలకృష్ణ 1972లో నాటి నల్గొండ జిల్లా బొమ్మాయిపల్లి గ్రామంలో జన్మించారు. బీబీనగర్‌లో విద్యాభ్యాసం చేశారు. భువనగిరిలో కాలేజీ విద్యను పూర్తి చేశారు. ప్రత్యేక తెలంగాణ ఆకాంక్షతో ఉన్న జిట్టా బాలకృష్ణ...ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. టీఆర్ఎస్‌లో చేరి కేసీఆర్‌తో కలిసి చాలా పోరాటాలు చేశారు ప్రత్యేక తెలంగాణ అవసరాన్ని ప్రజలకు ముఖ్యంగా యువతు చెప్పడంలో విజయవంతమయ్యారు. తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి మిత్రుడిని, సన్నిహితుడిని కోల్పోయానని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని సీఎం అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు సీఎం ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. జిట్టా బాలకృష్ణారెడ్డి(తన ప్రాంత ప్రజల కోసం ఎంతో తపనపడ్డారని మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు.

# వరద ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు రావాలి

- బుడమేరు గండ్లను పూడ్చడం ప్రధాన లక్ష్యం
- ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించిన చంద్రబాబు



విజయవాడ,సెప్టెంబర్6(( నిజం చెపుతాం న్యూస్ )

బుడమేరు గండ్లు పూడ్చడం..సాధారణ పరిస్థితులు తీసుకుని రావడం. అన్నదే తమ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. వరద ప్రాంతాల్లో సహాయక చర్యలపై శుక్రవారం విజయవాడ కలెక్టరేట్ వద్ద సీఎం మీడియాతో మాట్లాడారు. వరద ప్రాంతాల్లో బాధితుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ఏరియల్ సర్వే ద్వారా ముంపు ప్రాంతాలన్నీ పరిశీలించా. ప్రస్తుతంపై నుంచి ప్రవాహం రావడం లేదు. ముంపు ప్రాంతాల్లో క్రమంగా నీరు తగ్గుతోంది. ముందు బుడమేరు గండ్లు పూడ్చాలి.. అదే మా లక్ష్యం. బుడమేరు మూడో గండిని పూడ్చేందుకు సైన్యం కూడా వచ్చారు. మూడో గండిని ఇవాళ రాత్రికి పూడ్చాలని సర్వశక్తులు ఒడ్డుతున్నాం. సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాం. 149 అర్బన్, 30 రూరల్ సచివాలయాల నుంచి పనులు చేపట్టాం. 3.12 లక్షల ఆహార పొట్లాలు, 11.5 లక్షల వాటర్ బాటిళ్లు, పాలు, బిస్కెట్లు, కొవ్వొత్తులు పంపిణీ చేశాం. నీరు నిల్వ ఉన్న చోట తప్ప మిగతా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించాం. గ్రామీణ ప్రాంతాల్లో మొత్తం విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. వరద ప్రాంతాల్లో 72శాతం పారిశుద్ధ్య పనులు పూర్తి చేశాం. 7,100 మంది పారిశుద్ధ్య సిబ్బంది పనిచేస్తున్నారు. 1,300 పీడీఎస్ వాహనాలు తిరుగుతున్నాయి. ప్రతి కుటుంబానికి నిత్యావసరాల కిట్ ఇస్తున్నాం. మూడ్రోజుల్లో అందరికీ అందుతాయని సీఎ చంద్రబాబు వివరించారు.విజయవాడలోన వరద ముంపు ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు శుక్రవారం ఏరియల్ సర్వే చేశారు. వరదలకు మూల కారణమైన బుడమేరు డ్రైన్, కొల్లేరు ప్రాంతాలను ఆయన పరిశీలించారు. వరద ప్రవాహం, ముంపు, గండ్లు పడిన ప్రాంతాలను సర్వే చేశారు. ప్రకాశం బ్యారేజీ దిగువన కృష్ణా నదీ ప్రవాహాన్ని పరిశీలించారు. అంతకుముందు నగరంలో కొనసాగుతోన్న వరద సహాయక చర్యలపై మంత్రులు, అధికారులతో సీఎం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొన్ని ప్రాంతాల్లో వరద తగ్గగా పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి. వీటిపై పూర్తి వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. ÷రిరజన్లతో రోడ్లు, కాలనీలు, ఇళ్లు, షాపుల్లో బురదను తొలగించాలని.. చెత్తా చెదారాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. వరదలకు ఇళ్లల్లో చెడిపోయిన ఎలక్ట్రిక్ వస్తువులను రిపేర్ చేయించేందుకు నిపుణులను పిలిపించాలని సూచించారు. అటు, బుడమేరుకు పడిన గండ్ల పూడ్చివేత పనులను అధికారులు సీఎంకు తెలిపారు. మరోవైపు, బుడమేరు గండ్ల పూడ్చివేతలో భారత ఆర్మీకి చెందిన టాస్క్ ఫోర్స్ విభాగం పనిచేస్తోంది. ఇప్పటికే పనులు చేపట్టి యుద్ధ ప్రాతిపదికన రెండు గండ్లను పూడ్చివేశారు. ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం కొండపల్లి కవులూరు వద్ద గండిని పూడ్చివేత పనులను ఆర్మీ ఇంజినీరింగ్ టాస్క్ ఫోర్స్ వింగ్, రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ప్రత్యేక పరికరాలతో రంగంలోకి దిగగా.. శుక్రవారం సాయంత్రం వరకూ గండిని పూడ్చే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. గండ్ల పూడ్చివేతతో

విజయవాడకు వరద ప్రవాహం తగ్గనుంది.అటు, వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు నిత్యావసర కిట్లను ప్రభుత్వం అందిస్తోంది. దాదాపు 2 లక్షల కుటుంబాలకు వీటిని అందించేలా చర్యలు చేపట్టింది. మొదటి రోజు 50 వేల కుటుంబాలకు కిట్లు అందించారు. ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, 2 కిలోల ఉల్లి, 2 కిలోల బంగాళదుంపలు, లీటర్ నూనె అందజేస్తున్నారు. ఈ పోస్ మిషన్ ద్వారా వీటిని పంపిణీ చేస్తున్నారు. రేషన్ కార్డు లేని వారికి.. ఆధార్, బయోమెట్రిక్ ద్వారా కిట్ ఇస్తున్నారు.

# హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం

**కాంగ్రెస్‌లో చేరిన రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా**

న్యూఢిల్లీ,సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ )

హరియాణా ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. భారత స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా కాంగ్రెస్ పార్టీలో చేరారు. దిల్లీలో పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో వీరిద్దరూ హస్తం కండువా వేసుకున్నారు. దీనికి ముందు ఈ రెజ్లర్లు అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. మరోవైపు, పార్టీలో చేరడానికంటే ముందే.. భారత రైల్వేలో తమ ఉద్యోగాలకు వినేశ్, పునియా రాజీనామా చేశారు. హరియాణా అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ ఇటీవల భేటీ అయ్యింది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులపై చర్చ జరిపిందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే రెండు రోజుల క్రితం వినేశ్ ఫొగాట్, బజ్‌రంగ్ పునియా. కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. ఆ ఫొటోను కాంగ్రెస్ పార్టీ తమ 'ఎక్స్' ఖాతాలో షేర్ చేసింది. దాంతో వారు కాంగ్రెస్‌లో చేరడం దాదాపు ఖాయమంటూ వచ్చిన వార్తలు.. తాజాగా నిజమయ్యాయి. ఇదిలాఉంటే.. నేడో, రేపో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేసే అవకాశాలున్నాయి. అందులో వీరికి టికెట్లు దక్కే సంకేతాలు కన్పిస్తున్నాయి.అధిక బరువు కారణంగా అనర్హత వేటు పడటంతో స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ ఒలింపిక్స్ కల చెదిరింది.

# జలదిగ్బంధనంలో వనదుర్గా ఆలయం

మెదక్,సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ )

మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గమాత ఆలయం ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నది. భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో సింగూరు ప్రాజెక్టు రెండు గేట్లను అధికారులు ఎత్తివేశారు. దీంతో ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టు పొంగుతున్నది. వరద ఉధృతికి ఆలయం లోకి నీరు చేరింది. గత ఆరు రోజులుగా ఆలయం నీట మునిగే ఉన్నది. ఈనేపథ్యంలో రాజగోపురంలో ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసిన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తు న్నారు.

# స్కాలర్షిప్ బిక్ష కాదు - విద్యార్థుల హక్కు: బకాయిలో ఉన్న రూ. 8,250 కోట్లు విడుదల చేయాలి -ఎస్ఎఫ్ఐ డిమాండ్



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్)

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కమిటీ నిర్వహించిన మోటార్ సైకిల్ యాత్ర మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ప్రవేశించింది. ఈ యాత్రలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మరియు జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, రాష్ట్ర ప్రభుత్వాన్ని విద్యార్థుల హక్కులను పరిరక్షించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రధాన డిమాండ్లు

1. స్కాలర్షిప్ బకాయిలు విడుదల ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు, రాష్ట్రంలో బకాయిల్లో ఉన్న రూ. 8,250 కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిద్ర లేవాలని హెచ్చరించారు. 2. వైద్య, హాస్టల్ పరిస్థితులు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న దారుణ పరిస్థితులు ఎత్తిచూపుతూ, ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వం నుంచి హామీ తీసుకోవాలని వారు అన్నారు. 3. విద్యాశాఖ మంత్రి నియామకం రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం చాలా బాధాకరమని, తక్షణమే ఆ పదవిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.కార్యాచరణ ఎస్ఎఫ్ఐ ప్రతినిధులు, అన్ని జిల్లాలలో మోటార్ సైకిల్ యాత్రలు నిర్వహిస్తూ, సెప్టెంబర్ 10న "చలో హైదరాబాద్" అంటూ పెద్ద ఎత్తున విద్యార్థులను కూడగట్టి ఈ ప్రభుత్వంపై ప్రగాఢ పోరాటం చేస్తామని ప్రకటించారు.పాల్గొన్న ప్రముఖులుఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మూడవ రవి నాయక్, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు ధీరవత్ శ్రీను, డివైఎఫ్ఐ సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ ఆంజాద్, ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.ఈ మోటార్ సైకిల్ యాత్ర విద్యార్థుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో ముఖ్యమైన ఘట్టంగా నిలవనుంది.

# మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మృతులకు నివాళులు



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్)

ఈ రోజు మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడకు చెందిన చిమట చిన్న మల్లయ్య, వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెం గ్రామానికి చెందిన గంధం మల్లయ్య, మిర్యాలగూడ మండలం కేశవనగర్ గ్రామానికి చెందిన నిమ్మగడ్డ రమేష్ మరియు దామరచర్ల మండలం తాళ్ళవీరప్ప గూడెం గ్రామానికి చెందిన చల్లాల బ్రహ్మాచారి స్వర్గస్థులు అయ్యారు.మృతుల పార్థివ దేహానికి పూలమాలలు వేసి, వారికి నివాళు లర్పించారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఈ కార్యక్ర మంలో పాల్గొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ కూడా పాల్గొ న్నారు.మృతుల పార్థివ దేహాలకు పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు.- కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి సానుభూతి తెలిపారు.- కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా, ప్రజలు మృతులకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు మద్దతుగా నిలిచారు.

# మిర్యాలగూడ సబ్ కలెక్టర్ గారికి బీసీ సంక్షేమ సంఘం నేతల సత్కారం



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాలెంపాటి గారిని బీసీ సంక్షేమ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, బీసీ నాయకులు సుంకు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ గారిని సన్మానించడం ద్వారా బీసీ సంఘం వారి నాయకత్వానికి ప్రాధాన్యతను ప్రదర్శించింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ నారాయణ గారు బీసీ సంక్షేమం కోసం చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం, అన్నప్రాసన



వలిగొండ సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

మండల పరిధిలోని గోపరాజుపల్లి అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సలిగంజి మణెమ్మ మాట్లాడుతూ పోషకాహారం ఆరోగ్యవంతమైన జీవనానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, గర్భంలోని శిశువు ఎదుగుదల నుంచి శిశువు జన్మించే వరకు ఆ తర్వాత పెరుగుతున్న పిల్లలకు తగినంత పోషకాహారం అందిస్తే ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంజీవ, గ్రామపంచాయతీ సెక్రటరీ నవనీత, ఆశ నీలం నీరజ, దేవేంద్ర, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# జిట్టా బాలకృష్ణారెడ్డికి ఘన నివాళి



-నివాళులర్పించిన జర్నలిస్టులు, వివిధ పార్టీల నాయకులు, జిట్టా అభిమానులు

వలిగొండ సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్రం కోసం ముందు నడిచిన నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఇటీవల అనారోగ్యంతో సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాపోలు సుదర్శన్ కూర శ్రీను సత్యం రెడ్డి నాగేల్లి వలి బాలగోని హనుమంతు బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి వివిధ పార్టీల నాయకులు జిట్టా అభిమానులు కాసుల వెంకన్న పబ్బు స్వామి పల్సం రాజు శీలం స్వామి మునుకుంట్ల అశోక్ అబ్దుల్ సమద్ గంగాపురం బుచ్చిబాబు బత్తిని అరుణ్ బత్తిని బిక్షపతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత..కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 6,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన విడం అంజమ్మ,అనారోగ్యంతో మృతి చెందారు.వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వాళ్ళ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయంగా అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా, చిలుకూరి శీను,పెద్దగోని కృష్ణయ్య,బల్గురి శివ,నవీన్, కొంశెట్టి ప్రవీణ్,విడం రవీందర్,పెద్దగోని వెంకటయ్య, గవ్వల శీను,అబ్బనగోనీ వంశి యాదవ్,సింగం కృష్ణ, గంజి వెంకటేష్, కొండ్రెడ్డి యాదయ్య, గొల్లూరి రవి,సూర పెల్లి విటల్, చెరుపెల్లి అంజయ్య,గంజి వేణు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలికి ఆర్థిక సహాయం అందజేసిన రాపర్తి సురేష్ గౌడ్



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 6 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రా నికి చెందిన విడం వెంకటమ్మ, కుమార్తె విడం అంజమ్మ, అనారోగ్యంతో మరణించడం జరిగినది,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రముఖ వ్యాపారవేత్త స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్,రాపర్తి సురేష్ కుమార్ గౌడ్,కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిక్షం,రాసాల వెంకటేశం,ఉప్పల శ్రీనివాస్, చెరుపల్లి లక్ష్మయ్య,గంజి వెంకటేశం,ఏలే ఉమా శంకర్, సుర పెల్లి గాలయ్య,కొలను కృష్ణ,మంజుల,తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 670 రోజులుగా అల్పాహార వితరణ



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ: లయన్స్ క్లబ్ మిర్యాలగూడ మరియు అనుబంధ సేవా క్లబ్బుల సహకారంతో, పేదలకు సేవ చేయాలన్న సహృద్భావంతో ప్రారంభించిన మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం 670వ రోజుకు చేరుకుంది. ఈ సంకల్పానికి రూపకల్పన చేసిన పి ఎం జె ఎఫ్ లయన్ మోహన్ రావు తీగల గారు, ఈ కార్యక్రమం అన్ని క్లబ్బులలో ప్రారంభించాలని ప్రేరణ కల్పించారు.శుక్రవారం జరిగిన కార్యక్రమంలోలి, లయన్ మోహన్ రావు తీగల గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సుమారు 300 మంది రోగులకు మరియు వారి బంధువులకు అల్పాహార వితరణను కొనసాగించారు. ఈ సందర్భంగా, మాసెట్టి శ్రీనివాస్, మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలను కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, కీర్తిశేషులు బోయ రాజు గారి మొదటి వర్ధంతిని పురస్కరించుకుని, వారి మిత్ర బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని సేవలను అందించారు.లికార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులులి: లయన్ లీడర్స్ బియ్యం నాయుడు, సింగు రాంబాబు, గట్టు వెంకటేశ్వర్లు, సామా శ్రీనివాస్, మిట్టపల్లి విజయ భాస్కర్, శంకర్ నాయక్, ఐ టెక్నిషన్ రమేష్ నాగయ్య, తారా సింగ్, పండు తదితరులు.

# నార్కెట్ పల్లి-అద్దంకి హైవేపై రోడ్డు ప్రమాదాల నివారణకు డిఎస్పీ పర్యవేక్షణలో చర్యలు



మిర్యాలగూడ అభివృద్ధిని సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్)

నార్కెట్ పల్లి-అద్దంకి హైవేపై రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు గారి ఆధ్వర్యంలో పలు కీలక ప్రాంతాలను సందర్శించారు. మిర్యాలగూడలోని %% జంక్షన్, నందిపాడు క్రాస్ రోడ్, చిల్లాపూర్ క్రాస్ రోడ్, చింతపల్లి క్రాస్ రోడ్, మరియు ఈదులగూడెం జంక్షన్ వద్ద రహదారి భద్రతా చర్యలు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ జంక్షన్‌లలో అనేక ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, వీటి నివారణ కోసం డిఎస్పీ గారు ఈ పర్యటనను నిర్వహించారు. ఇదే క్రమంలో, ఇటీవలి కాలంలో బత్తుల లక్ష్మారెడ్డి మిర్యాలగూడ ఎమ్మెల్యే గారు కూడా ఈ ప్రాంతాలను సందర్శించి, ప్రమాదాల నివారణకు మిర్యాలగూడలో నాలుగు ఫ్లైఓవర్లు శాంక్షన్ అయినట్లు తెలియజేశారు. జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, వాటిని నియంత్రించడం కోసం డిఎస్పీ గారి ఈ సందర్శన చాలా కీలకమైంది. 2 టౌన్ పట్టణ సిఐ నాగార్జున, ట్రాఫిక్ ఎస్ఐ మోహన్, హైవే అథారిటీ ఇంజనీర్స్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, మరియు ఆర్ అండ్ బి జెఇ గార్లు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

## రాష్ట్రస్థాయి పోటీల నిర్వహణ అభినందనీయం-బి ఎల్ అర్



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడలోని ఎన్ ఎస్ పి క్యాంప్ డీఎస్సీ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో.. నల్గొండ బ్యాడ్మింటన్ అసోసియేషన్, మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో మూడు రోజులుగా నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అండర్ 11 బాల బాలికల బ్యాడ్మింటన్ పోటీల ముగింపు మహోత్సవానికి హాజరైన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి విజేతలకు బహుమతులు అందజేశారు.. అనంతరం వారు మాట్లాడుతూ ఏదైనా తమకు నచ్చిన క్రీడలో చిన్నతనం నుంచే శిక్షణ పొందుతూ నిరంతర సాధన చేస్తే భవిష్యత్తు ఉజ్వలంగా మారుతుందని అన్నారు. మిర్యాలగూడ పట్టణంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి పోటీల నిర్వహణ వల్ల చిన్నారుల్లో క్రీడలపై ఆసక్తి పెరుగుతుంది అన్నారు. అనంతరం విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు .. టోర్నమెంట్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అంజయ్య, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తోట రంగారావు, పి నవీన్ కుమార్, బ్యాట్ మెంబర్ యు వి ఎన్ బాబు, జిల్లా కోచ్ మారబోయిన రామకృష్ణ, నేతి రాహుల్ సాంకృత్యాన్ ,పలు జిల్లాల కార్యదర్శులు కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు...

# మట్టిగణపతి విగ్రహాల పంపిణీ.. పర్యావరణ పరిరక్షణకు పెద్ద పీట



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో హనుమాన్ పేట కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ ఆధ్వర్యంలో మట్టిగణపతి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం పర్యావరణ పరిరక్షణ కోసం ప్రశంసనీయమైన చర్యగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఆమె ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులై, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) వినాయకుల స్థానంలో మట్టి విగ్రహాలను పూజించాలని సూచించారు. మట్టి వినాయకుల వాడకం పర్యావరణానికి అనేక లాభాలను అందిస్తుంది. మట్టివినాయకులను నదులు, చెరువులు, లేదా తడి నేలల్లో నిమజ్జనం చేయడం వలన ఎలాంటి విషపదార్థాలు నీటిలోకి కలవవు. అలాగే, ఈ విగ్రహాలు త్వరగా కరిగిపోవడం వలన మట్టిలో కలిసిపోయి నేల పోషకాలు పెంపొందిస్తాయి. దీని వల్ల నీటి మూలాలు కలుషితం కాకుండా ఉంటాయి, జలజీవులు హాని కలుగకుండా ఉంటాయి. అంతేకాకుండా, పీవోపీ విగ్రహాల కంటే మట్టి విగ్రహాలు తక్కువ ఖర్చుతో తయారవుతాయి, అందుకే వీటిని విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.ఈ విధంగా మట్టి వినాయకులను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి పెద్ద మేలు చేస్తుందని రమాదేవి శ్యామ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ప్రజలకు పర్యావరణ పట్ల జాగృతి కలిగించడంలో కీలక పాత్ర పోషించింది.

# బెల్టు దుకాణాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



మునుగోడు సెప్టెంబర్ 06 (నిజం చెబుతాం): కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు మునుగోడు పట్టణంలోని బెల్టు దుకాణాలను పూరిస్థాయిలో మూసి వేయించేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. మద్యం వల్ల అనేక కుటుంబాలు చిన్నబిన్నం అవుతుండడంతో చలించి పోయిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పూర్తిస్థాయిలో మద్యం విక్రయాలను నిర్మూలించాలని నిర్ణయించుకున్నారు. ఎమ్మెల్యే నిర్ణయాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ అది అమలు చేసేందుకు పట్టణంలోని బూతుల వారిగా బెల్టు దుకాణాల నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేసుకొని బెల్టు దుకాణాలు కొనసాగించే వారికి ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయాలి. కావున ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త బెల్టు దుకాణాల నిర్మూలనకు శక్తివంతన లేకుండా పనిచేసే ఎమ్మెల్యే నిర్ణయాన్ని నూటికి నూరు శాతం అమలు చేసే విధంగా పనిచేయాలి. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు,. మునుగోడు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వ చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, మాజీ సర్పంచ్ జాలవెంకన్న, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి, పాలకూరి యాదయ్య, సాగర్ల లింగస్వామి, బొల్లం వెంకన్న, బొడ్డుయాదయ్య. ఆరేళ్ల సైదులు. అన్వర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఆలేరుకు వంద పడకల ఆసుపత్రి ఎక్కడా?

**బేజాడి కుమార్**




ఆలేరు సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

ప్రభుత్వాలు మారినా ఆలేరు రాత మారడం లేదని,అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన ఆలేరుకు వంద పడకల ఆసుపత్రి ఇస్తానని ఎన్నికల ముందు చెప్పిన ఎం.ఎల్.ఏ. బీర్ల ఐలయ్య అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నా దాన్ని పట్టిచ్చుకోవడం లేదని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి బేజాడి కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి ఎం.ఎల్.ఏ బీర్ల ఐలయ్య వచ్చిన సందర్భంగా వంద పడకల ఆసుపత్రి ఏమైంది అంటూ ప్రశ్నించారు.న్యూ డెమోక్రసీ కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం ఆలేరు అభివృద్ధి మరిచి,ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే 10 నెలలు దాటుతున్నా ఆలేరు ప్రాంత అభివృద్ధి గురించిన ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకుండా కొత్త ప్రభుత్వం కాలయాపన చేస్తుందని,గత ప్రభుత్వం ఆలేరుకు రాకుండా చేసిన వంద పడకల ఆసుపత్రిని బీర్ల ఐలయ్య ఇప్పటికైనా ఏర్పాటు చేయాలనీ, సరైన వసతులు లేక,కొంచెం సీరియస్ కేసులు వచ్చినా ఇక్కడి డాక్టర్లు భువనగిరి లేదా హైదరాబాదుకు పంపుతున్నారనీ,ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది పేద ప్రజలే అని,ఇక్కడ వైద్యం అందకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనీ, అదే విధంగా భువనగిరి హైదరాబాద్ వెళ్ళేలోపు మార్గమధ్యలోనే ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని,ఆలేరు ఆసుపత్రిని వంద పడకలకు పెంచి అన్ని రకాల ట్రీట్ మెంట్లు ఇక్కడే జరిగే విదంగా చేయాలని,ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండే విదంగా చర్యలు తీసుకోవాలని,హాస్పిటల్ లో కాంట్రాక్టు విధానంలో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు 3 నెలలుగా జీతాలు రాక ఇల్లు గడవడం కష్టంగా మారిందని, ప్రభుత్వం నుండి బిల్లులు సక్రమంగా తీసుకుంటూ కార్మికులకు మాత్రం సమయానికి ఇవ్వకుండా కాంట్రాక్టర్లు ఇబ్బందులు పెడుతున్నారని,వారిపై చర్యలు తీసుకొని వెంటనే కార్మికులకు రావాల్సిన జీతాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.అదే విదంగా ఆలేరు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి శాఖ పూర్తి కాకపోవడంతో ఆలేరు రెండుగా చీలినట్లయిందనీ, బ్రిడ్జి నిర్మాణ పనులు తక్షణమే ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలనీ అన్నారు.ఈ సమావేశంలో పి.వై.ఎల్.జిల్లా అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ జిల్లా సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు మంగళపెల్లి శివ, చెకిలం వెంకటేష్, కొంగరి శివ, ఆకుల కృష్ణ, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండ అంగన్వాడి -2 లో పోషణ మాసం



వలిగొండ సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలోని అంగన్వాడి-2 కేంద్రంలో సూపర్వైజర్ ధనమ్మ, టీచర్ బాల విజయ ఆధ్వర్యంలో పోషణ మాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ గోద ధనమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలోనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పోషకాహారాన్ని మహిళలకు, పిల్లలకు అందజేస్తూ పౌష్టికాహార లోపం లేకుండా చేస్తామని పేర్కొన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేష్ఠమని, ఆరు నెలలలోపు పిల్లలకు నీరు తాగించరాదన్నారు. గర్భిణులు బాలింతలు తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని దాని ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలు గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. 0-5 సంవత్సరాల పిల్లలు, గర్భిణులు, బాలింతలు అంగన్వాడీలో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీధర్ ఏఎన్ఎం శ్రీలక్ష్మి, ఆశ జ్యోతి, గర్భిణులు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ సేవా సహకార ఫోరం ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం



చౌటుప్పల్,సెప్టెంబర్6 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ట్రినిటీ హై స్కూల్ వద్ద భారత్ సేవా సహకార ఫోరం ట్రస్ట్ మెంబర్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో బసవరాజు శ్రీనివాస్ సహకారంతో మట్టి గణపతుల ఉచిత పంపిణీ కార్యక్రమం పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ చౌటుప్పల మండలం మరియు మున్సిపల్ ప్రాంతంలో భారత సేవా సహకార ఫోరం కరోనా నుండి ఇప్పటివరకు అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు బిఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ మరియు స్థానికంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్రస్ట్ మెంబర్ బొబ్బిళ్ళ మురళి లకు చౌటుప్పల్ పుర ప్రాంతం ప్రజల తరఫున అభినందనలు తెలియ జేస్తున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి హాజరైన పురపాలక కమీషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ మట్టి గణపతి లను పూజించడం వలన పర్యావరణానికి హితం జరుగుతుందని సమాజానికి మంచి చేయాలన్న ఒక తపనతో భారత్ సేవా సహకారం ఫోరం ఉచిత మట్టి గణపతుల పంపిణీ అభినందిస్తున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కేవీబి కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణ గౌడ్,కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,పస్తం గంగ రాములు,చెరుకు లింగస్వామి గౌడ్, చిలువేరు శ్రీశైలం, మహమ్మద్ అమెర్, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలి




ఆలేరు సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్ అన్నారు.వినాయక చవితి పండుగను పురస్కరించుకొని యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్సీసీ విభాగం ఏకో గణేశ మట్టి వినాయక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సహకారంతో ఆలేరు ఎన్సీసీ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను శుక్రవారం ఆ పాఠశాల మరియు మండల ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు.వినాయకుల పంపిణీ మరియు అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ,రసాయన విగ్రహాలను చెరువులు,కుంటల్లో వేయడంతో అవి కరిగేందుకు నెలల తరబడి సమయం పట్టడమే కాక నీరంతా కలిషితమవుతుందన్నారు.పర్యావరణం కలుషితం కాకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని కోరారు.మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం,మట్టి వినాయకులు ముద్దు పిఓపి వద్దు అంటూ ఎన్సీసీ కాడేట్లు నినాదించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి,పోరెడ్డి రంగయ్య,పసుపులేటి నరేంద్రస్వామి,రెడ్డిపల్లి సైదులు,జ్యోతుల పరమేశ్వర్, జిట్టబోయినసైదులు,సత్యనారాయణ,శంకర్ రెడ్డి,స్వర్ణలత,రాధిక, హేమలత, జ్ఞానప్రసూన, రోహిణి,సుజారాణి,శ్రీధర్,మల్లేశం,తిరుపతి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో పర్యావరణానికి మద్దతు - మట్టి విగ్రహాల పంపిణీ



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం న్యూస్)

మిర్యాలగూడ పట్టణంలో పర్యావరణ పరిరక్షణలో అంకితభావంతో తమ సేవలను కొనసాగిస్తున్న మన మున్సిపల్ చైర్మన్ శ్రీ భార్గవ్ గారు, టూ టౌన్ సీఐ శ్రీ నాగార్జున గారు, వీటి డైరీ శ్రీ సత్తిబాబు గారు, మరియు తలకోల్ శ్రీధర్ గారు చేసిన ఈ అసాధారణ కృషికి అభినందనాలు తెలియజేస్తున్నాము. గత తొమ్మిదేళ్లుగా, ఈ సమర్థవంతమైన నేతలు మరియు పర్యావరణ అభిమానులు కలసి 1,500కు పైగా మట్టి విగ్రహాలను ఉచితంగా ప్రజలకు అందజేస్తూ పర్యావరణ పరిరక్షణలో ఎంతో కృషి చేస్తున్నారు.మట్టి విగ్రహాల వలన పర్యావరణానికి కలిగే ప్రయోజనాలు అనేకం. ప్రస్తుత రోజుల్లో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (%ూూా%)తో తయారైన విగ్రహాల వలన జలవనరులు మరియు మట్టికి తీవ్ర నష్టాలు కలుగుతున్నాయి. %ూూా% విగ్రహాలు నీటిలో కరిగి పోవు, జలవనరులను కాలుష్యం చేస్తాయి. దీని వలన మానవ ఆరోగ్యానికి, జలచరాల జీవనానికి భయంకరమైన ప్రభావాలు కలుగుతాయి. మిర్యాలగూడ పట్టణ ప్రజలు పర్యావరణం పరిరక్షణలో భాగస్వామ్యం అయ్యి, మట్టి విగ్రాలను ప్రోత్సహించడం ద్వారా మన భూమాతకు రుణపడి ఉన్నామనే భావనతో ముందుకు సాగాలి.

## విష జ్వరాలతో వణుకుతున్న ఆలేరు పట్టణ ప్రజలు

- ప్రజల ఆరోగ్యసమస్యలను తీర్చే స్థాయిలో లేని ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రి.
- ఎంఏ ఇక్బాల్ సిపిఎం పట్టణ కార్యదర్శి



ఆలేరు సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో అస్తవ్యస్తంగా ఉన్న మురుగు కాలువలతో పట్టణంలోని అన్ని వార్డులలో పారిశుధ్యం లోపించిందని మున్సిపల్ పాలకవర్గం వర్షాకాలం ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలలో విఫలమైందని సిపిఎం ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ అన్నారు.పట్టణంలో విష జ్వరాలు డెంగ్యూ లాంటి రోగాలతో ప్రైవేటు ఆసుపత్రుల పాలై పట్టణ ప్రజలు ఆర్థికంగా చితికి పోతున్నారని,ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లోసరైన సదుపాయాలు లేకపోవడం సిబ్బంది కొరత వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రిలో లక్షలాది రూపాయలు వెచ్చించి పరీక్ష సామాగ్రి ఉన్నప్పటికీ టెక్నీషియల్ లేకపోవడం వలన నిరుపయోగంగా పడి ఉన్నాయని,ఎక్స్ రే తీసే పరిస్థితి లేదని అన్నారు.జిల్లా పాలన యంత్రాంగం ఇప్పటికైనా వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు మెరుగుపరచాలని సిబ్బంది కొరతను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఆరోగ్య సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే మున్సిపల్ పాలకవర్గం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రజల సమస్యలను పరిష్కరిస్తారని ప్రజలు ఎన్నుకున్న మున్సిపల్ చైర్మన్ ప్రజలకు అందుబాటులో లేకుండా ఇలాంటి విపత్కర పరిస్థితులలో మున్సిపల్ పాలకవర్గము,మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేసి బ్లీచింగ్,దోమలకు ఫాగింగ్ చేయడం తో పాటుగా అన్ని మున్సిపల్ వార్డులలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.సిపిఎం పట్టణ నాయకులు మోరిగాడి రమేష్,తాళ్లపల్లి గణేష్,కాసుల నరేష్,భువనగిరి గణేష్,వడ్డేమాన్ బాలరాజు,వడ్డేమాన్ విప్లవ్ తదితరులు ఉన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



ఆలేరు సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

వినాయక చవితి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యావత్ తెలంగాణ ప్రజలకు,ఆలేరు నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం లో కురుస్తున్న వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరద బాధితులు త్వరితగతిన కోలుకోవాలని,రాష్ట్ర ప్రజలకు అన్ని విఘ్నాలు తొలిగిపోయి పాడి పంటలు సమృద్ధిగా పండాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆ గణనాధున్ని వేడుకున్నారు.ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ వినాయక నవరాత్రులను రాజకీయాలు,కులాలకు, మతాలకు అతీతంగా ప్రశాంత వాతావరణంలో ఘనంగా జరుపుకోవాలని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జండగే

ఆలేరు సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే లు శుక్రవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు.ఆసుపత్రిని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సందర్శిస్తూ ఆస్పత్రిలో అవసరమయ్యే సౌకర్యాలు లేనప్పుడు ప్రభుత్వం దృష్టికి ఎందుకు తీసుకురాలేదని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యం పై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ప్రజలకు,రోగులకు వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు.ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తామన్నారు,ప్రస్తుతం డయాలసిస్ కేంద్రంలో ఉన్న బెడ్ల కంటే ఎక్కువ బెడ్లను ఏర్పాటు కు కృషిచేస్తామన్నారు. ఆసుపత్రిలో అవసరమయ్యే మెడిసిన్ ని ఎప్పటికప్పుడు ప్రజలకు అందించాలని,ల్యాబ్,ఎక్స్ రే,మెడిసిన్,కావాల్సిన స్టాఫ్ కి సంబంధించిన వివరాలను అందించాలన్నారు.

## కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ సహకారంతో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం




చౌటుప్పల్,సెప్టెంబర్6 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మండలంలోని కొయ్యలగూడెం గ్రామస్తులు,యువకులు వినాయక చవితి గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేయాలని కోరగా వెంటనే స్పందించిన కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ చరణ్ పంపించడం హర్షణీయమని అన్నారు.శుక్రవారం గ్రామస్తులకు మట్టి వినాయక విగ్రహాల పంపిణికి ఫౌండేషన్ సభ్యులు పగిల్ల భిక్షం,వీరమల్ల కార్తీక్ తో పాటు గ్రామ పలువురు నాయకులు మట్టి వినాయక విగ్రహాలతో పాటు జ్యూట్ బ్యాగ్స్ లు, పుస్తకాలను, గ్రామస్తులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,యువకులు మాట్లాడుతూ కస్తూరి శ్రీ చరణ్ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల నీటి కాలుష్యం ఏర్పడుతుందని పర్యావరణాన్ని కాపాడాల్లన్న ఒక దృఢ సంకల్పంతో మట్టి వినాయక పంపిణీ కార్యక్రమం కస్తూరి ఫౌండేషన్ గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దాదాపు పదివేల విగ్రహాలను ప్రతి సంవత్సరం పంపిణీ చేయడం జరుగుతుందని, అడగగానే మా గ్రామానికి మట్టి వినాయక విగ్రహాలను పంపించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానమన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన లక్ష్మీకాంత్ కు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాచర్ల సంతోష్ కుమార్,కొలను మధుసూదన్,గుర్రం రాఘవేంద్ర,ఎర్రకుంట వెంకటేశం,ఎల్ల మురళి, యువరాజు,నరేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అరేకంటి చంద్రయ్య సేవలు చిరస్మరణీయం

**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**




చింతపల్లి సెప్టెంబర్ 06 నిజం చెపుతాం.

చింతపల్లి మండలం వింజమూరు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్,బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అరేకంటి చంద్రయ్య పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో ఆరెకంటి చంద్రయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....చంద్రయ్య మృతి పార్టీకి తీరనిలోటని ఆయన అన్నారు. చంద్రయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్ రావు, దండేకర్ ప్రసాద్,వింజామురి రవి,జంగయ్య, దండేకార్ మోహన్,బిచ్య నాయక్, అరేకంటి రాధాకృష్ణ,అరేకంటి మురళి,తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణ రెడ్డి గారికి నివాళులు అర్పించిన మంద కృష్ణ మాదిగ

- తెలంగాణ కోసం జిట్టా బాలకృష్ణ రెడ్డి చేసిన సేవ,త్యాగం మరువలేనివి.
- తెలంగాణ రాష్ట్రం కోసం సొంత ఆస్తులను కరిగించి ఉద్యమాన్ని నిలబెట్టిన జిట్టా
- జిట్టా చేసిన సేవలకు , త్యాగాలకు తగిన గుర్తింపు రాలేదు.
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మంద కృష్ణ మాదిగ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 06(నిజం చెపుతాం)

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో అత్యంత కీలక పాత్ర పోషించిన నాయకుడు తెలంగాణ ఉద్యమాన్ని భుజాల ఎత్తుకున్న నలుగురైదుగురు నాయకులలో కీలకమైన వ్యక్తిగా ఉన్న జిట్టా బాలకృష్ణ రెడ్డి గారి మృతి ప్రజలకు తీరనిలోటని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. తీవ్ర అనారోగ్యంతో ఈ రోజు ఉదయం మృతి చెందిన జిట్టా బాలకృష్ణ రెడ్డి భౌతిక దేహానికి ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ గారు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ సాధనే లక్ష్యంగా తన జీవితాన్ని వెచ్చించి ఉద్యమాన్ని ముందుకు నడిపించాడు. ఉద్యమం ఉధృతంగా నడుస్తున్న సమయంలోనే యువజన జేఏసీ చైర్మన్ గా యువతి, యువకులను పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వాములు చేసి తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో అతి కీలకమైన పాత్ర పోషించడం జరిగింది. వారి ఆకస్మిక మరణం ప్రజలకు తీరని లోటును మిగులుస్తుందని అన్నారు. జిట్టా బాలకృష్ణారెడ్డికి ఎమ్మార్పీఎస్ తరఫున నివాళులు తెలియజేశారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ సీనియర్ నాయకులు మంద శంకర్ మాదిగ ఎం.ఎస్.పి జిల్లా కన్వీనర్ నల్ల చంద్రస్వామి,మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు హరీష్ మాదిగ బూడిద జానీ మాదిగ సిర్పంగా శివలింగం సిర్పంగా సుభాష్ మాదిగ ముత్యాల లింగస్వామి మాదిగ దాసరి నరేష్ మాదిగ సోమరపు శంకర్ మాదిగ వంగురి స్వామి మాదిగ మద్దూరి నర్సింగరావు మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 05(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చేయూత పౌండేషన్ ఆధ్వర్యంలో వలిగొండ పులిగిల్ల ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలో 60 మంది ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో సన్మానించి మెమొంటోస్ ఇచ్చి ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మశ్రీ అవార్డు గ్రహీత అభినవ పోతన డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. వారు మాట్లాడుతూ...ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది అని ఉపాధ్యాయులు దానిని గౌరవిస్తూ అంకితభావంతో పనిచేసే విద్యార్థుల గుండెల్లో చోటు సంపాదించుకోవాలని విద్యార్థులు కూడా క్రమశిక్షణతో మెదులుతూ ఉపాధ్యాయుల సేవలను గుర్తించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి అమరుడైన కుమారుని పేరు మీద స్థాపించిన కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఇంకా ఎన్నో సామాజిక సేవలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని మాలాంటి పెద్దల దీవెనలు ఎప్పుడూ ఉంటాయని మీరు చేసే సేవా కార్యక్రమాలలో మీ కుమారుడు చిరంజీవిగా అందరి మనసులో నిలిచిపోతాడని అన్నారు. కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సామాజిక సేవలు కార్యక్రమాలు ఎన్నో చేస్తున్నామని ప్రభుత్వ పాఠశాలల మీద ప్రత్యేకమైన దృష్టితో.. విద్యార్థులకు మా సహకారాన్ని అందిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలకు పునర్ వైభవం తీసుకురావడమే మా ఫౌండేషన్ లక్ష్యంగా ముందుకు వెళ్తామని చెప్పారు. చేయూత పౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి కవి రచయిత గాయకుడు పారిశ్రామికవేత్త... మాట్లాడుతూ ఇదే పాఠశాల చదువుకొని ఈరోజు ఇంత ఉన్నతమైన స్థానానికి చేరుకున్నానని ఆయన భావోద్వేకానికి లోనై గత జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగింది. విద్యార్థులకు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు సుంకోజు భాస్కర్ పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య, చేయూత ఫౌండేషన్ అధ్యక్షులు వాకిటి రామ్ రెడ్డి శశిధర్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి ఆత్మీయ భారతి ప్రధాన కార్యదర్శి రెబ్బ మల్లికార్జున్ గంజి దుర్గాప్రసాద్ ఎండి జిలాని స్వామి రాజ్ శ్రీనివాస్ విమల వలిగొండ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలివెల పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల సహాయం



మునుగోడు సెప్టెంబర్ 06(నిజం చెబుతాం): మునుగోడు మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న దోటి విప్లవ్ అనే విద్యార్థి బైకు ప్రమాదంలో గాయపడి 20 రోజుల క్రితం మృతి చెందాడు. పలివెల ఉన్నత పాఠశాలలో చదువుతూ తమతో కలిసి చదువుకున్న స్నేహితుడి మరణాన్ని తట్టుకోలేక కన్నీటి పర్వతం అయ్యారు. అనంతరం తోటి తొమ్మిదవ తరగతి విద్యార్థులు వారి కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలని ఉడతా భక్తిగా వారి తల్లిదండ్రులకు చెప్పి తమవంతు సహకారంగా పది వేల రూపాయలను ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వసూలు చేయడం జరిగింది. దానికి తోడుగా మిగతా విద్యార్థులు కొంత ఉపాధ్యాయులు కూడా తమ దాతృత్వంతో అందరూ కలిసి మొత్తంగా 22 వేల రూపాయలను ఈరోజు వారి తల్లికి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు 9వ తరగతి విద్యార్థులు అట్టి నగదు మొత్తాన్ని అందజేయడం జరిగింది. ఇదే పాఠశాలలో వాళ్ల చెల్లి దోటి వందన ఏడవ తరగతి చదువుతున్నది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తాటి శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్ననాటి నుండే తన తోటి విద్యార్థి చనిపోయిన బాధలో వారి కుటుంబానికి ఎంతో కొంత సహాయం చేసి ఆదుకోవాలనే ఉద్దేశంతో విద్యార్థులు తమ తల్లిదండ్రులను డబ్బులు అడిగి తీసుకురావడం గొప్ప విషయమని వారు చేసిన కృషి అభినందనీయం అని అన్నారు.విరాళాలు ఇవ్వడం ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మానవత్వంతో తోటి మనుషులకు సహాయం చేయడం ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులే మిన్న అన్న సూక్తిని పాటిస్తున్న విద్యార్థులను ఉపాధ్యాయులు కూడా అభినందించారు. అదేవిధంగా తల్లిదండ్రులు దోటి పారిజాత సైదులు ను ఓదార్చి కొడుకు లేని లోటు తీర్చలేనిదని ధైర్యంగా ఉండి ఉన్న ఒక్క కూతురు మంచిగా చదివించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహమ్మద్ రఫీ, 9వ తరగతి క్లాస్ టీచర్ వెంకటేశ్వర్లు, ఆంగ్ల ఉపాధ్యాయుడు లక్ష్మీ నరసయ్య, తెలుగు ఉపాధ్యాయుడు గేర నర్సింహ, ఫరాజ్, 9వ తరగతి విద్యార్థులు గణేష్, శివ మరియు రోహిత్ పాల్గొన్నారు...ం

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజించండి

**ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ గుప్తా**



వలిగొండ సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)

వలిగొండ పట్టణ కేంద్రంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులని పూజించాలని ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు బచ్చు శ్రీనివాస్ గుప్తా శుక్రవారం మండల ప్రజలను కోరారు. మండలకేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బాశెట్టి శ్రీధర్ సౌజన్యంతో ప్రజలకు మట్టి వినాయక విగ్రహాలను పంపిణి చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పురస్కరించుకొని హానికరమైన రాధాయ్సనికా పదార్థాలతో రంగు రంగులతో తయారుచేసిన వినాయక విగ్రహాలను పూజి%శీ%చకూడదని, మట్టి వినాయకులనే పూజించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బాదం పాండు, గజ్జెల అమరేందర్, బాశెట్టి మనోహర్, గజ్జెల శ్రీధర్, అపిశెట్టి సంతోష్, చీకటిమల్ల హరిబాబు, రేగూరి అమరేందర్ బెలిద లవకుమార్, బెలిదె రాజు, చీకటిమల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



రాజాపేట, సెప్టెంబర్ 6(నిజంచెపుతాం)

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ఆదేశాను సారం గత 9 సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంతంలో మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరుగుతుందని శుక్రవారం వంగపల్లి అంజయ్య స్వామి తెలిపారు. రాజపేట, రఘునాథపురం, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో జరిగే మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మట్టి వినాయకులను వంగపల్లి ఆంజనేయస్వామి చేతుల మీదుగా తీసుకున్నారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడారు.కాలుష్యరహిత వినాయకులను పూజించడం వల్ల కాలుష్యాన్ని నిర్మూలించిన వ్యక్తులమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ వి ఎఫ్ నాయకులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు . ప్రతి సంవత్సరం వినాయక చవితి కి ముందు ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంచడం ఆనవాయితీగా వస్తుందని ఈ సంవత్సరం కూడా దాదాపు 500 మట్టి వినాయక విగ్రహాలను ఆధ్వర్యంలో ఉచిత పంపిణీ చేయడంజరిగింది.ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ గా తన ఆధ్వర్యంలో జరగడం మహాగణపతి కృపాకటాక్షాలతోనని తెలిపారు.

## గణేష్ మండప నిర్వహకులు విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి..

**సిఐ శ్రీనివాస్ నాయక్**

తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 6 నిజం చెపుతాం

వినాయక చవితి కమిటీ మెంబర్లకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరి అని తుంగతుర్తి సి.ఐ శ్రీనివాస్ నాయక్ అన్నారు ఈనెల 7 నుంచి ప్రారంభమయ్యే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణేష్ మండపాల ఏర్పాటుకు ఉత్సవాల నిర్వహణకు అనుమతి తప్పనిసరిగా %ంజూశీశ్రీఅఎవ.స్త్రశీజ.ఐఅ/ఐఅనవఇ.ష్ట్రఎ% ఈ వెబ్ సైట్ లో నమోదు చేసుకోవాలని ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలని వినాయక చవితి సందర్భంగా మండపం వద్ద పాటించవలసిన నిబంధనలు తీసుకోవాలని విగ్ర ప్రతిష్టకు పందిళ్లు మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి 5 లేదా అంతకంటే ఎక్కువ మంది కమిటీగా ఏర్పడి వివరాలు పోలీస్ స్టేషన్లో లేదా ఆన్లైన్లో అనుమతి కొరకు అప్లై చేసుకోవాలని తెలిపారు. బలవంతపు చందాలు వసూలు చేయరాదు దర్శనాలకు టికెట్లు పెట్టకూడదు ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే డయల్ 100 కి ఫిర్యాదు చేయవచ్చు పర్యావరణ పరిరక్షణలో భాగంగా వీలైనంత మేరకు ప్లాస్టర్ ఆఫ్ కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను కొనుగోలు చేయవద్దు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించేందుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్సై ఏడుకొండలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్ట్ లదే కీలక పాత్ర

**వాసవి క్లబ్ వైస్ గవర్నర్ విజయలక్ష్మి**



నేరేడుచర్ల 6(నిజం చెపుతాం న్యూస్):

నవ సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి పేర్కొన్నారు. వాసవి క్లబ్ వ్యవస్థాపకులు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా జయంతి వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బిల్డింగ్ ఆవరణలో నిర్వహించిన జర్నలిస్టు డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక పాత్రికేయులను శాలువాలతో మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ఎండగడుతూ ప్రజలను చైతన్య పరచడంలో బాధ్యతాయుతంగా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు. వాసవీ, వనితా క్లబ్బులు చేపడుతున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుల సహకారం మరువలేమన్నారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ చైర్మన్ లు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, వాసవీ, వనితా క్లబ్ అధ్యక్షులు గెల్లి లక్ష్మీనరసింహారావు, గెల్లి లక్ష్మీ ప్రసన్న, ప్రధాన కార్యదర్శులు జూలూరు అశోక్, గరిణె జ్యోతి,కోశాధికారులు తాళ్లూరి శ్రీనివాస్, చెరుకు కవిత, సభ్యులు గోళ్ళ సుధాకర్, చిత్తనూరు సత్యనారాయణ మురారి శెట్టి రమేష్, తడకమళ్ళ పరమేశం,చందా కిషన్, పోతుగంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## తుంగతుర్తి రైతు సహకార సంఘాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచాలి

**డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్గుడిపాటి సైదులు**



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 6 నిజం చెపుతాం

ఉమ్మడి జిల్లాలోనే తుంగతుర్తి సొసైటీని అన్ని రంగాల్లో ముందుంచేందుకు పాలకవర్గం కృషి చేస్తుందని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు సొసైటీ సహకార సంఘం కార్యాలయంలో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రుణమాఫీలో సొసైటీలో 830 మంది రైతులకు గాను రూ.5కోట్ల 8 లక్షలు మంజూరైనట్లు ఇందులో 460 మంది రైతులకు గాను రూ.3కోట్లకు పైగా రుణమాఫీ పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగిలిన రైతులందరికీ ఐదు రోజుల్లో రుణమాఫీ పంపిణీ చేసేందుకు సిబ్బంది పనిచేస్తోందన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, డీఏపీ సకాలంలో అందిస్తున్నామన్నారు. పాలకవర్గ సభ్యులు రైతులందరికీ అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత ఉపేందర్, సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, చాంప్లా, ఈదప్ప, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మట్టి గణపతి విగ్రహాలే ముద్దు

**ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**



పార్వతీపురం, సెప్టెంబరు 6 (నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుని ప్రతిమలను పూజించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కోరారు. సీతానగరం మండలంలో ఎల్.వి.ఆర్ సేవా సంస్థ అధినేత, పెద్ద భోగిల మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కంకణాల పల్లి అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొని ప్రతి ఒక్కరూ భక్తి ప్రవర్తలతో వినాయక పూజ చేయాలని కోరారు. ప్రధానంగా యువత భక్తితో కార్యక్రమాలు నిర్వహించాలి తప్ప మద్యం వంటి వాటి జోలికి వెళ్లకుండా పూజకు అపవిత్రత అంటించకూడదని సూచించారు యువత ఆదర్శంగా ఉండాలే తప్ప తప్పుడు మార్గంలో వెళ్లరాదని అప్పుడే భగవంతునికి ప్రీతికరమని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమయ పాలనకు విద్యార్థి బస్సును నడపాలి




%చీూఖ×=ూ×ూఖీ-ాణూఖ% ఆధ్వర్యంలో బస్సు డిపో ఎదుట ధర్నా

ఆదోని సెప్టెంబర్ 06 (నిజంచెబుతాం) కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం %చీూఖ×%(నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా) మరియు %ూ×ూఖీ% ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలోని బస్సు డిపో కార్యాలయం ముందు రోడ్డులో ధర్నా చేపట్టారు కౌతాళం మండలం బదినేహాళ్ గ్రామానికి సమయపాలనకు బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా నిర్వహించి, గ్రామంలో దాదాపు వందల మంది విద్యార్థులు ఆదోని పట్టణానికి చదువుకోవడానికి వస్తున్నారుని బస్సు సౌకర్యం సరైన సమయానికి లేనందువలన చదువుకోవాలి అనే ఆసక్తి ఉన్న ఆడ పిల్లలు కూడా విద్యకు దూరం అవుతున్నారని మన వలస ప్రాంతంలో అరకొరగా దొరికే విద్యకు కూడా దూరం అయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి.ఒక పక్క ఉన్న విద్యార్థులు సమయానికి కళాశాలలకు చేరుకోకపోవడం వలన చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కావున బదినేహాల్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బస్సు సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. పల్లె పల్లెన బస్సు అన్న ప్రభుత్వాలు ఎక్కడ దాక్కున్నాయో అని ఏ.ఐ.ఎస్.ఎఫ్ దస్తగిరి, ఎన్.ఎస్.యు.ఐ ఆదోని డివిజన్ అధ్యక్షుడు బాలకృష్ణ యాదవ్ ఎద్దేవాచేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం డివిజన్ నాయకులు నరసప్ప,శివ,రఘు,స్వామి,శ్రీరాములు, అరుణ్,కాశీమ్,నాగరాజు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆహారం పశువులకు పశుగ్రాసం పంపిణీ చేసిన వద్రాణం హరిబాబు నాయుడు



నిజం న్యూస్( విజయవాడ)6-సెప్టెంబర్

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం విజయవాడలో భారీ వర్షాల వరద ప్రభావంతో ఇబ్బందులుపడుతున్న లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఆహార పొట్లాలు ఆకలితో అలమటించి పోతున్న పశు వులకు ఎండు గడ్డి నీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి ,గుడివాడ, గన్నవరం నియోజక వర్గాల పరిశీలకులు వద్రాణం హరిబాబు నాయుడు కూటమి శ్రేణులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ గత వైయస్సార్సీపిప్రభుత్వము చేసిన తప్పిదాల వలన ఈరోజు ప్రజలు శిక్షఅనుభవించటం జరిగినది. బుడమేరుకి ముందే గత ప్రభుత్వంపూడికతీత పనులు పూర్తిచేసి కట్టలను బలంగా నిర్మించినట్లయితే ఈరోజు ఈ విపత్తు జరిగేది కాదని ఆరోపించారు. చంద్రబాబు నాయుడు ఈ ప్రకృతి వైపరీత్యం జరిగిన నాటి నుండి నిద్రాహారాలు మానుకొనిరేయి,పగలు బాధితుల వద్దకు వెళ్లి వారి కష్టాలు తెలుసుకొని వారికిఎలాంటి ఇబ్బందులు రాకుండా ఆహారాన్ని అందిస్తూ అలాగే ఈప్రకృతి విపత్తి నుండి ప్రజలను కాపాడటానికి అధికారులనుఆదేశించి యుద్ధ ప్రాతిపది కన తగు చర్యలు తీసుకునే విధంగా కృషిచేయట%శీ% ఎవ్వరు ఎప్పటికీ మర్చిపోలేని విషయమన్నారు. అలాగేయువ నాయకులు లోకేష్ బాబు కూడా సహాయ చర్యలనుపర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు అధికారులకు తగుచూచనలు చేస్తూబుడమేరుకు పడిన గండ్లను పూడ్చి వేయుటకు విజయవంతంగాతన వంతు కృషిని నిర్వర్తించారు. వీరు ఇరువురిని ఆదర్శంగా,స్ఫూర్తిగా తీసుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కూడాసహాయక చర్యలలో పాల్గొని వరద బాధితులకు అండగా నిలిచి దేశచరిత్రలోనే తెలుగుదేశం పార్టీ అంటే ఒక క్రమశిక్షణ, సేవా తత్పరతకు. నిదర్శనమని నిరూపించినారు. అలాగే కేంద్ర మంత్రివర్యులు డాక్టర్పెమ్మసాని చంద్రశేఖర్,వారి సోదరులు రవిశంకర్ వారి ట్రస్టు ద్వారా గుంటూరు జిల్లాలో బాధితులకు బట్టలు,ఆహారముపంపిణీ చేసి వారి యొక్క సేవా తత్పరత చాటుకున్నారు. వీరిలాగేవిజయవాడలో పార్లమెంట్ సభ్యులు కేసినేని చిన్ని గన్నవరంశాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కూడా విజయవాడలోబాధితులకు నిత్యము ఆహారము, నీరు, పాలు అందే విధంగా కృషిచేస్తున్నారుని ఇలాగే లోకేష్ బాబు పిలుపుమేరకు రాష్ట్రమంత్రులు , గుంటూరు, కృష్ణ జిల్లా శాసనసభ్యులుఅందరూ కూడా సహాయక చర్యలలో పాల్గొని ప్రజలకు అండగానిలిచారని పేర్కొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయశాఖ అధికారి..



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)6-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మండలంలో శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వరరావు స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. వెల్లలూరు,మునిపల్లె, బ్రాహ్మణ కోడూరు, జూపూడి, దోప్పలపూడి, మన్నవ గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడుతూ నీటిని బయటికి పంపి ఒక ఎకరానికి బూస్టర్ డోస్ కింద 30 కిలోల యూరియా 10 కిలోల పొటాషియం చల్లుకోవాలని సూచించారు. ఒక ఎకరానికి కార్బనిజం మ్యాంగోజబ్ కలిగివున్న శిలీంద్ర నాశిని మందును 400గ్రా. ఫార్మాలేషన్ నెంబర్ 4తో కలిపి 200 లీటర్ల నీటితో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ప్రతి రైతు పంట నమోదు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏడిఏ రామకోటేశ్వరి, ఏవో డేగల వెంకటరామయ్య, కూటమి నాయకులు బండ్లమూడి బాబురావు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## 135 కుటుంబాలకు నిత్యవసర సరుకులను పంపిణీ..



నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)6- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం పెదకాకాని గ్రామంలోని దర్గా ఏరియాలో అకాల వర్షం కారణంగా నష్టపోయిన 135 కుటుంబాలకు నిత్యవసర సరుకులను ప్రభుత్వ అధికారులతో పాటు కూటమి శ్రేణులు పాల్గొని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచి నీటి పైపుల లీకులు...

**పట్టించుకోని అధికారులు.**



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)6-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పట్టణంలోని మున్సిపల్ మంచి నీటి పైపులు రోజులు తరబడి లీకులు అవటంతో పాటు నీరు కలుషితమవుతున్నాయి. 19, 21, 23, 29 వార్డుల్లో పైపుల ద్వారా నీరు వృధాగా పోతున్న సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పట్టించుకోవడంలేదని ప్రజలు శుక్రవారం మీడియా ద్వారా ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి చర్యలు చేపట్టకపోతే నీరు కలుషితమై ప్రాణాంతకర వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించండి: కమిషనర్ రమేష్ బాబు



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)6-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు మున్సిపల్ కమీషనర్ యం. రమేష్ బాబు, డి ఈ యం. ఏడుకొండలు శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. భావనగర్ కాలనీ 1వ వార్డు, డి. ఆర్. కె కాలనీ 14వ వార్డు, ఆంజనేయస్వామి గుడి వద్ద, నేతాజీ నగర్ 17వ వార్డు, శాంతినగర్ 19వ వార్డులు పరిశీలించి శానిటేషన్ నిర్వహణపై సిబ్బందికి సూచనలు జారీ చేశారు. వార్డ్ సచివాలయ శానిటరీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



జాతీయ మానవ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షులు వల్లిరెడ్డి జగదీష్

పార్వతీపురం సెప్టెంబరు 6,(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం పట్టణం పాత బస్టాండ్ కూడలి వద్ద జాతీయ మానవ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షులు వల్లి రెడ్డి జగదీష్ ఆధ్వర్యంలో గణపతి మట్టి విగ్రహాలను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయచంద్ర పాల్గొని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఇంట్లో కూడా మట్టి వినాయక విగ్రహాలతో పూజ లు చేసి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన భాద్యత మన అందరి పైన ఉన్నదని అన్నారు. అనంతరం మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మానవ వనరుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు వల్లిరెడ్డి జగదీష్, టిడిపి జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు కు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నేత్రదానం అంగీకార పత్రాలు అందజేత



పార్వతీపురం సెప్టెంబరు 6(నిజం చెపుతాం ప్రతినిధి) : దేశవ్యాప్తంగా జరుగుతున్న నేత్రదాన పక్షోత్సావలు లో భాగంగా ఈ రోజు కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రము లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలందరు ముందుకువచ్చి తమ నేత్రాలను దానం చేస్తే ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించే భాగ్యం కలుగుతుందని నేత్ర వైద్య అధికారి ప్రజలను సిబ్బంది ని చైతన్య పరచి అవగాహన కల్పించి అతని పిలుపు మేరకు ఆసుపత్రి సిబ్బంది మరియు ప్రజలు 30మంది తమ మరణానంతరం నేత్రాలు దానం చేయుటకు ముందుకువచ్చి తమ అంగీకార పత్రాలను నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి ద్వారా జిల్లా అంధత్వ నివారణ సంస్థ కి అందచేశారు. ఈ అంగీకార పత్రాలను నేత్ర నిధిలకు పంపించి వారి ద్వారా తదుపరి కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రజలలో చైతన్యం వచ్చి ఇంకా ఎవరైనా తమ నేత్రాలను మరణానంతరము దానం చేయాలనుకుంటే ప్రభుత్వ ఆసుపత్రిలో గాని జిల్లా అంధత్వ నివారణ సంస్థను గాని సంప్రదిస్తే వారు తగు సూచనలు,సలహాలు ఇచ్చి అంగీకార పత్రాలను స్వీకరిస్తారు. ఈ కార్యక్రమము లో నేత్ర వైద్య సహాయకురాలు మాలిక మరియు సిబ్బంది పాల్గోన్నారు.

## బిహార్ తరహాలో ఏపీని ఆదుకోండి...ఎంపీ బాలశౌరి లేఖ



నిజం న్యూస్ (మచిలీపట్నం)6- సెప్టెంబర్

ఆంధ్ర ప్రదేశ్ బిహార్ ను 2008లో కోసి నది వరద వచ్చిన సమయంలో రాజ్యసభ, లోక్ సభ ఎంపీలు అందరూ స్పందించి వారి నిధుల నుంచి ఒక్కొక్కరు రూ.10 లక్షలు, ఒక నెల జీతం సాయం అందించినట్లుగా ఆంధ్రప్రదేశ్ ను ఆదుకోవాలని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి విజ్ఞప్తి చేశారు. బిహార్ కంటే తీవ్రమైన ప్రకృతి విపత్తు ప్రస్తుతం ఏపీకి వచ్చిందని ఒక్కో ఎంపీ కనీసం రూ.50 లక్షల చొప్పున వారి నిధులు ఇచ్చి సహాయం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ మేరకు ప్రధాని మోదీ, లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ చైర్మన్ జగ్దీప్ ధనడ్కు ఎంపీ బాలశౌరి గురువారం లేఖలు రాశారు. బిహార్ విపత్తు సమయంలో ఎంపీలందరికీ ప్రత్యేకంగా లేఖలు రాయడంతో వాళ్లు స్పందించారనీ ఇప్పుడు కూడా ఏపీ కోసం ఇలాగే లోక్ సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్లు ఎంపీలకు లేఖలు రాయాలని విజ్ఞప్తి చేశారు. అకాల వర్షాలు, వరదల ప్రభావంతో ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లా లకు కనీసం 50 మంది చనిపోయారని తెలిపారు. ప్రకాశం బ్యారేజీకి చరిత్రలో ఎన్నడూ లేనంతగా 11.5 లక్షల క్యూసెక్కుల వరద పోటెత్తిందన్నారు. దీనిని తీవ్రమైన విపత్తుగా ప్రకటించి అందరూ ఆదుకోవాలని ఎంపీ కోరారు.

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ...



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)6-సెప్టెంబర్

గుంటూరు జిల్లా, పొన్నూరు పర్యావరణ రక్షణ కొరకు మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణంలో మట్టి గణపతి విగ్రహాలను శుక్రవారం పంపిణీ చేశారు.ముఖ్యఅతిథిగా పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ ముప్పాల రమేష్ బాబు విశిష్ట అతిథిగా జాగర్లమూడి సుధీర్, కర్ర మహేష్, చల్లపల్లి సోమరాజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ పొన్నూరు పుర ప్రజలు అందరూ మట్టి విగ్రహాలని వాడండి పర్యావరణాన్ని కాపాడండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్, సంస్థ సభ్యులు భాస్కర్ గోపి, రామకృష్ణ, శ్రీను విజయకుమార్ ,మణి వర్మ ,పద్మజ ,నాగేంద్రం తదితరులు పాల్గొన్నారు.

## దోమలు నివారించాలి.. వ్యాధులు అరికట్టాలి



పార్వతీపురం, సెప్టెంబర్ 6(నిజం చెపుతాం ప్రతినిధి) : దోమలను నివారించాలని తద్వారా వ్యాధులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం కొత్తవలస దుర్గ గుడి చెరువులో దోమల లార్వాను నివారించుటకు గంబూషియా చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా వంటి వ్యాధులకు ప్రధాన కారణం దోమలని వీటన్నిటిని నివారించుటకు సమగ్రమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఇందులో భాగంగా జిల్లాలో 1,50,000 గంబూషియా చేప పిల్లలను దోమల లార్వాలు పెరుగుటకు అవకాశం ఉన్న నీటి వనరుల్లో విడుదల చేస్తున్నట్లు చెప్పారు. దోమలు నివారణకు వ్యక్తిగతంగా కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాలు పరిశుభ్రత అత్యావస్యమని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దోమ కాటుకు గురి కాకుండా దోమ తెరలు, ఇతర కారకాలను వినియోగించడం ద్వారా దోమ కాటు నుండి దూరంగా ఉండవచ్చు అని చెప్పారు. దోమలు వ్యాప్తి కాకుండా తగు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు అవకాశాలు ఎక్కువగా ఉన్నటువంటి జియ్యమ్మ వలస, కురుపాం, కొమరాడ, పార్వతీపురం, పాలకొండ, గుమ్మలక్ష్మి పురం మండలాల్లో 349 చెరువుల్లిలో గంబూషియా చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని ఆయన చెప్పారు. తద్వారా జీవాదార (బయలాజికల్) విధానంలో దోమల లార్వాను నియంత్రించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కె విజయ పార్వతి, డిప్యూటీ డిఎంహెచ్ఓ టి జగన్మోహన్రావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి డబ్బీరు గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పంపిణీ.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)6- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలం తాళ్లపాలెం గ్రామంలో శుక్రవారం జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు, జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ షేక్ కరీముల్లా, శ్రీధర్ తాళ్లపాలెం జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు పోకల వెంకట నరసయ్య గ్రామపంచాయతీకి బ్లీచింగ్ పౌడర్ అకాల వర్షాల నేపథ్యంలో గ్రామంలో ఎటువంటి వ్యాధులు ప్రభలకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకునుటకు జనసేన పార్టీ అధ్యక్షుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు సేవా కార్యక్రమాలలో భాగంగా బ్లీచింగ్ పౌడర్ అందించడం జరిగిందని మండల అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బారావు అన్నారు.

## బజరంగ్ అర్బన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుడి ప్రతిమల పంపిణీ..



మట్టి వినాయకుడిని మనసా, వాచ, కర్మణా పూజించి రాష్ట్రమంతట ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణానికి ముందడుగు వేద్దామని బజరంగ్ అర్బన్ సీఈవో అంబటి మురళీకృష్ణ పిలుపునిచ్చారు.

నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)6- సెప్టెంబర్

గుంటూరు జిల్లా పొన్నూరు బజరంగ్ అర్బన్ ఆధ్వర్యంలో శుక్రవారం మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ గుంటూరు నగరంలో పట్టాభిపురంలో 6 వేలు, పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామంలో 1%శీ% వేలుమట్టి వినాయకుని ప్రతిమలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా బజరంగ్ సీఈవో అంబటి మురళీకృష్ణ మాట్లాడు తూ వినాయక చవితి పర్వదినానికి ,ప్రకృతికి అవినాభావ సంబంధం ఉందని దాన్ని మన పూర్వీకులు వేల సంవత్సరాల క్రితమే ఆచారంగా అందించారని తెలిపారు.

గణనాధుని పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరు తమ జీవన విధానంలో ప్లాస్టిక్ వినియోగ నిర్మూలన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.గత మూడేళ్లుగా మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ డైరెక్టర్లు సిద్ధినేని శ్రీనివాసరావు , సమీర్ నందన్, జి సుబ్బారావు , ప్రాజెక్టు మేనేజర్ సుధాకర్ రెడ్డి , బజరంగ్ అర్బన్ సిబ్బంది , మామిళ్ళపల్లి గ్రామ ప్రజలు ,నాయకులు పాల్గొన్నారు.

## మహిళ మృతి కేస్ లో ముద్దాయిల అరెస్టు...




మీడియా ముఖంగా వెల్లడించిన గుంటూరు జిల్లా,ఎస్పీ ఎస్.సతీష్ కుమార్...

నిజం న్యూస్(.గుంటూరు జిల్లా)6- సెప్టెంబర్

ముగ్గురు మహిళ ముద్దాయిలను. అరెస్టు చేసిన తెనాలి పోలీసులు..

1) ముడియాల వెంకటేశ్వరీ- 32.2) మునగప్ప రజినీ-40.

3) గొంతు రమణమ్మ-60.

సుమారు రెండు నెలల క్రితం చేబ్రోలు క్వారి దగ్గర అనుమానాస్పద స్థితిలో చనిపోయిన మహిళ...మృతురాలు తెనాలి లోని యడ్లలింగయ్య కాలని కి చెందిన నాగూర్ బీ గా గుర్తింపు...ఈ హత్యల్లో ప్రథమ ముద్దాయి మూడియాల వేంకటేశ్వరి 32 (బుజ్జి) కాంబోడియా లో సైబర్ నేరలలో పాల్గొన్నట్లు తెల్పిన ఎస్పీ...డబ్బు అప్పు తీసుకున్న వ్యక్తులను ప్లాన్ చేసి డ్రింక్ లో సైనెడ్ కలిపి చంపుతునట్టు గుర్తించాం అన్న ఎస్పీ...ఇంతకు ముందు కూడా పాలూ హత్య నేరాలలో ఇమే పాత్ర ఉన్నట్లు వెల్లడి...హత్య నేరాలు ఒప్పుకోవడం తో రిమాండ్ కి తరలిస్తున్నాం అనీ వెల్లడించిన ఎస్పీ...

# గణేష్ ఉత్సవాలను విజయవంతంగా చేపట్టండి

**గణేష్ నిమజ్జనంకు ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయండి.:-**

**గణేష్ ఉత్సవాల నిర్వహణపై అధికారులు, ఉత్సవ కమిటీలతో సమీక్ష సమావేశం.:-**

**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**





ఆదోని/సెప్టెంబర్ :- 06( నిజం చెబుతాం) గణేష్ ఉత్సవాలను విజయవంతంగా చేపట్టాలని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం వినాయక ఘాటు నందు నిర్వహించిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో మరియు డివిజన్ స్థాయి సంబంధిత అధికారులతో కలిసి గణేష్ ఉత్సవాల నిర్వాణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 7వ తేదీన జరిగే వినాయక చవితి పండుగ సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులతో సూచించారు. ముఖ్యంగా ఆదోని పట్టణంలో 11వ తేదీన జరిగే నిమజ్జనం కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు.లిగణేష్ ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మౌలిక సదుపాయాలైన త్రాగునీరు, విద్యుత్, లైటింగ్, శానిటేషన్, ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. నిమజ్జనం వెళ్లే రోడ్డులో ఏదైనా గుంతలు ఉంటే వాటిని గుర్తించి మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. ప్రజలకు విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నిమజ్జనం దగ్గర గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో క్రేన్లు అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైనమేరకు క్రేన్ సంబంధించిన టెక్నికల్ వారిని కూడా నియమించుకోవాలని ఆర్టీవో అధికారులకు ఆదేశించారు. అలాగే గజ ఈతగాళ్లు ఏర్పాటు చేయాలని ఫిషరీస్ అధికారులకు ఆదేశించారు. అన్ని శాఖల సమన్వయంతో గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని అధికారులకు సబ్ కలెక్టర్ఆదేశించారు. లి11వ తేదీన జరిగె నిమజ్జనంకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని డిఎస్పీని ఆదేశించారు. ముఖ్యంగా పట్టణంలో ఉండే సీసీ కెమెరాలు పని చేస్తున్నాయా లేదా తనిఖీ చేసి ఒకవేళ ఏదైనా సమస్య ఉంటే పరిష్కరించి పనిచేసే విధంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.అంతకుముందు సబ్ కలెక్టర్ నిమజ్జనం చేసే ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశించారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సోమన్న ట్రైనీ డీఎస్పీ ధీరజ్, తాసిల్దార్ శివ రాముడు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, డిఎల్పిఓ నూర్జహాన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సిసిర దీప్తి, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సత్యవతి, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ.చామల కిరణ్ కుమార్ రెడ్డి ఒక నెల జీతం రూ.1,85,000/- విరాళం..

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం**



మునుగోడు సెప్టెంబర్ 06 (నిజం చెబుతాం): వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ.చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు ఒక నెల జీతం రూ.1,85,000/- విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడినటువంటి అల్పపీడనం వలన ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలతో సర్వస్వం కోల్పోయి అల్లాడుతున్న ప్రజలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఇచ్చిన పిలుపు మేరకు తన వంతు సహాయంగా ఒక నెల వేతనం రూ. 1,85,000 సీఎం రిలీఫ్ ఫండ్ కు విరాళంగా అందజేస్తున్నట్లు తెలిపారు...

# అనేక దేశాల్లోనూ మాతృభాషా బోధన

**పరభాషలను నేర్పించడంలో తప్పు లేదు**

**ఇంగ్లీష్, హిందీలను అలవాటు చేయాల్పిందే**

హైదరాబాద్,సెప్టెంబర్6నిజం చెబుతాం):

ప్రపంచంలోనే అనేక దేశాలు, అందులో అతి చిన్న దేశాలు మొదలు అతి పెద్ద జనాభాగల చైనా వరకు అన్ని దేశాలూ వారి మాతృభాషలోనే ప్రాథమిక విద్య బోధిస్తున్నాయి. కొన్ని దేశాలు పి.జి వరకు మాతృభాషనే వాడుకుంటున్నాయి. జపాన్, జర్మనీ, ఫ్రాన్స్‌తో సహా అత్యంత అభివృద్ధి చెందిన దేశాలు మాతృభాష మాధ్యమంలోనే నడుస్తున్నాయి. చిన్న దేశమైన క్యూబా మాతృభాషలోనే వైద్యంలో అద్భుతాలు సాధించింది. ప్రాంతీయ భాషలు కూడా అర్థం కాని అనేక గిరిజన తెగలు మన దేశంలో ఉన్నాయి. ఉదాహరణకు తెలంగాలో ఆదిలాబాద్ తదితర గిరిజన ప్రాంతాల్లో ఉండే గోండులు తమ తెలుగును కూడా అర్థంచేసుకోవడం కష్టం. వారికి ఇక ఇంగ్లీష్ అర్థంకావడం కష్టమే. తెలుగు భాషలో అనువాదం చేస్తే తప్ప గిరిజన పిల్లలు స్కూలుకు రాని పరిస్థితి వుంది. ఇక ఇంగ్లీషు రుద్దితే బడి మానేస్తారు తప్ప అద్భుతంగా రాణించలేరు. ఇంట్లో తెలుగు, ఊరిలో తెలుగు, సమాజమంతా తెలుగు వినిపిస్తోంది. పుట్టిన దగ్గర నుండి తెలుగు వింటూ, మాట్లాడు తుంటారు. కనుక తెలుగులో

క్లిష్టమైన విషయాన్ని కూడా అర్థం చేసుకోడానికి అవకాశం వుంది. ఒకవేళ తెలియకపోతే ఎవరిని అడిగినా చెప్పగలరు. అదే తెలియని ఇంగ్లీషు భాషలో అర్థం చేసుకోవడం కష్టం. ఇంగ్లీషు తెలియని ఇళ్ళు, సమాజం నుండి వివరణ అడిగి తెలుసుకునే అవకాశం తక్కువ. అందువలన ప్రాథమిక విద్యా స్థాయిలో... ఆంగ్ల మాధ్యమంలో విషయ పరిజ్ఞానం, జ్ఞాన సంపాదన కష్టం. పైగా పేదలు తమ పిల్లలకు డబ్బు పెట్టి ట్యూషన్‌కు పంపించలేరు. టీచర్లను పెట్టి చదివించుకోలేరు. అన్ని విధాలా పేదల పిల్లలు ఇంగ్లీషు మాధ్యమంలో నష్టపోవడం ఖాయం. డబున్న వాళ్లకు అన్ని అవకాశాలు వుంటాయి గనుక ఏ మాధ్యమమైనా ఫర్వాలేదు. అయినా వారిలో కూడా విషయపరిజ్ఞానం అంతగా ఉండదనే గుర్తించాలి.

భారతీయుడి ఆలోచన బ్రిటీష్ వాడిదిగా ఉండాలనే లక్ష్యంతో మెకాలే విద్యా విధానం ప్రవేశ పెట్టారు. మనగురుకుల విద్యను దెబ్బతీయాలన్న సంకల్పంతో ఆ పనిచేశాడు. దీంతో మనం నష్టపోయి..వాడు లాభపడ్డాడు. తన ఆలోచనలతో ప్రభావితం చేసి భారతీయులను శాశ్వతంగా బానిస మనస్తత్వంతో బతికేలా కుట్ర చేశారు. ప్రజలంతా ఒక్కటై తనపై తిరగబడకుండా 3 లేక 4 భాషల ప్రజలను ఒక ప్రావిన్స్‌లో ఇరికించారు. ఈ కుట్రను భగం చేసి అందరినీ ఒక్కటి చేసేందుకే మాతృభాషా ఉద్యమాలకు జాతీయో ద్యమం పిలుపునిచ్చింది. అందువల్ల ముందుగా ప్రతి ఒక్కరికి చదువు అన్నది నినాదం కావాలి.అది దేశంలో జాతీయోద్యమంగా సాగాలి. ఇకపోతే ప్రతి పాఠశాలలో సమగ్ర గ్రంధాలయాన్ని కూడా ఏర్పాటు చేయాలి.

## ప్రజలకు పుస్తకాలను చేరువ చేయాలి

- **అన్నింటికీ గూగులు చూడడం సరికాదు**
- **పాఠశాలల్లో గ్రంధాలయాను విస్తరించాలి**

హైదరాబాద్,సెప్టెంబర్6నిజం చెబుతాం):

పుస్తకం హస్తభూషణం అన్నారు. ఇంటర్‌నెట్,స్మార్ట్ ఫోర్ మాయలో పడి మనం అంతా పుస్తక పఠనాన్ని మర్చి పోయాం. ప్రతిదీ గూగుల్ చూసిపెడుతుందన్న భావనలో ఉన్నాం. కానీ పుస్తక పఠనంతోనే మస్తిష్కం వికసిస్తుంది. మనం మరచిపోతున్న ఈ అలవాటును జ్ఞప్తికి చేసుకునేలా పుస్తక ప్రదర్శనలు ఉపయోగపడుతున్నాయు. అక్కడక్కడా ఏర్పాటు చేస్తున్న బుక్‌ఫెయిర్‌లు మళ్లీ ఆనదదాన్ని నింపుతున్నాయి. ఆసక్తిని పంచుతున్నాయి. డిజిటల్ యుగంలోనూ పుస్తకాలకు ప్రాముఖ్యత ఇంకా కొనసాగుతుంది. అక్షరాభ్యాసంతో ఆరంభమయ్యే ఈ అభిరుచి నిరంతరం నిరాఘాటంగా కొనసాగించాలి.పుస్తకాలు ప్రియమైన నేస్తాలు. డిజిటల్ యుగం లోనూ పుస్తకాలకు ఉన్న ప్రాధాన్యత కొనసాగుతూనే ఉంటుంది. పుస్తకం ఒక విజ్ఞాన భాండాగారం. ఎప్పటికప్పుడు మన అవగాహనను పెంచుకోవడానికి అది అందించే విజ్ఞానం ఉపకరిస్తుంది. విజ్ఞానాన్ని పెంచుకోవడంతో బాటు, మనలో మనల్ని తెలుసుకునేలా చేస్తుంది. పుస్తకం మనచుట్టూ ప్రపంచాన్ని మనం తెలుసుకునేలా చేసే అపురూప సాధనంగా చూడాలి. అంతర్లీనంగా పుస్తకం అందించే విజ్ఞానం మన సామాజిక జీవనాన్ని నిర్దేశిస్తుంది. ఎన్నిపుస్తకాలు చదివితే అంతగా విజ్ఞానం అబ్బుతుంది. అందువల్ల పుస్తక ప్రియులు ఎలాగూ పఠనం చేస్తారు. ఆ అలవాటు లేనివారు సైతం అలవాటుచేసుకుంటే తమజ్ఞానాన్ని పెంచుకోగలుగుతారు. అందువల్ల పాటశాలస్థాయిలోనే రకరకాల పుస్తకాలను అందుబాటులో ఉంచాలి. పుస్తకాల పఠనంపై ఆసక్తి తగ్గడంతో ఊరూరా గ్రంథాలయాలు నెలకొల్పాలన్న లక్ష్యం నీరుగారిపోతోంది. అంతెందుకు స్కూళ్లలో కూడా గ్రంధాలయాలు అతంంతగానే ఉంటున్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## మృతునీ కుటుంబానికి ఆర్థిక సాయం చేసినా కర్రోళ్ళ స్వప్న భాస్కర్



నిజం న్యూస్ గోపాల్పేట గోపాల్ పేట్ మండల కేంద్రంలో రాం నగర్ కాలనీకి చెందినా యాపచెట్టు పెద్ద చెంద్రాయుడు అనారోగ్యంతో మరణించాడు ఈ విషయం తెలుసుకున్న కర్రోళ్ళ స్వప్న భాస్కర్ గారు మానవతా దృక్పథంతో వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం వారి భార్యకు అందజేయడం జరిగింది. లిఈ కార్యక్రమంలో కర్రోల బాలరాజు ఏంగారిగాల్ల బాలచంద్రి, బంగారిగల్ల బాలమశి, దయ్యం రాజు, కర్రోల శేఖర్,ఓంకార్, ,కురుమయ్య, ,బాలు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో ముందస్తు వినాయక చవితి సంబరాలు

మంచిర్యాల జిల్లా (నిజం చెబుతాం) సెప్టెంబర్ 7 మంచిర్యాల పట్టణంలోని కాలేజీ రోడ్ లో గల ఆల్ ఫోర్స్ స్మార్ట్ స్కూల్లో ముందస్తు వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు విద్యార్థిని విద్యార్థులు ముందుగా మట్టితో వినాయక ప్రతిమలు తయారు చేశారు మట్టితో తయారుచేసిన విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు వినాయక చవితి విశిష్టతను చక్కగా వివరించారు మట్టితో తయారుచేసిన విగ్రహాలనే అందరూ ప్రతిష్ఠించి పూజించాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## శ్రీశ్రీశ్రీ కాళికాదేవి పండుగ ఘనంగా నిర్వహించడం జరిగింది: గుంత మౌనిక మాజీ ఎంపీపీ



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్06 కొత్తకోట మండలం కనిమెట్ట గ్రామం నందు శ్రీ శ్రీ శ్రీ కాళీకా దేవి పండగ ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆభరణాలు వస్తువులు ఊరేగింపు నిర్వహిస్తూ గుడి దగ్గరికి వెళ్లి అమ్మవారికి అభిషేకం నిర్వహించి అలంకరణ నిర్వహించి శ్రీ కాళికా మాత జాతర ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు వివిధ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు వినూత్నంగా తెలియజేసిన చిత్రకారుడు నాగార్జునపు రాము



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6( నిజం న్యూస్)వినాయక చవితిని పురస్కరించుకొని ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జునపు రాము వినూత్నంగా విభిన్నంగా ఆవగింజ పై, కందిపప్పు పై గణేష్ చిత్రాలను రూపొందించి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు,

## మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6 ( నిజం న్యూస్) భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలక నగర్ శాఖ ఆధ్వర్యంలో మట్టి గణపతి లను పంపిణీ చేస్తున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుక నగర్ డివిజన్ కన్వీనర్ పి. రామరాజు యాదవ్ , ఏ రాజేష్,, ఉప్పల్ అసెంబ్లీ కో కన్వీనర్ గోనె శ్రీకాంత్. డివిజన్ కో కన్వీనర్లు, శివ, శివకుమార్ . అజయ్ గుప్తా, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలకనగర్ డివిజన్ ఇంచార్జ్ ,గొరిగే వెంకటేష్, మరియు శ్రీకాంత్, వంశీ, శ్రీధర్, మణికంఠ నరేష్ మరియు ఉత్సవ సమితి సభ్యులు

## ఉప్పల్ ప్రెస్ క్లబ్లో మట్టి వినాయకుల పంపిణీ




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6,( నిజం న్యూస్)ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మీమాధవి, ఉప్పల్ సెక్టార్ ఎస్సై చిరంజీవి, ట్రాఫిక్ ఎస్ఐ నరేష్, స్థానిక ప్రముఖులు మహంకాళి నరసింహ, యూబీ చారి, కంచర్ల భరత్ రెడ్డి, తీగ విఠల్రావు, శ్రీనివాస్ చారి, రఘు రాములు, సుబ్బారెడ్డి, ఉప్పల్ ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాల్లో నిలువ నీరు ఉండకుండా చర్యలు తీసుకోవాలి

(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 06 శుక్రవారం ఉదయం నుండి పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి, ఘనపూర్ మండలంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గనప సముద్రం రిజర్వాయర్, కర్నెతాండా, గోపాలపేట మండలంలో పర్యటించారు. వ్యవసాయ రుణ మాఫీ కానీ రైతులు దరఖాస్తులు చేసుకోండి పెద్దమందడి మండలంలోని జంగమాయ పల్లి గ్రామంలో వ్యవసాయ రుణమాఫీ కానీ రైతుల నుండి వచ్చిన వ్యవసాయ శాఖ అధికారులు దరఖాస్తులు తీసుకొని ఆన్లైన్ దరఖాస్తు చేస్తున్న సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులతో మాట్లాడిన కలక్టర్ రైతులు ఆందోళన పడవద్దని వ్యవసాయ శాఖ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. గ్రామంలో అర్హులైన 25 మంది రైతులకు రుణ మాఫీ కావాల్సి ఉందని వ్యవసాయ అధికారి కలక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అన్ని కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పారిశుధ్య పనులు చేయించాలనీ జి.సి.డి. ఒ శుభలక్ష్మీనీ కలక్టర్ ఆదేశించారు. ఘనపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఒక డెంగ్యూ కేసు నమోదు అయిన నేపథ్యంలో కలక్టర్ విద్యాలయాన్ని సందర్శించారు. డెంగ్యూ నమోదు కావడానికి గల కారణాలను వైద్య సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలలో శుభ్రత చేయించాలని, నిలువ నీరు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ఎందుకు వస్తాయి అనేది విద్యార్థులకు అవగాహన కల్పించారు. గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలి గణప సముద్రం రిజర్వాయర్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి చేయాలని రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముందుగా సర్వే చేసిన భూమికి పెగ్మార్కింగ్ పూర్తి చేయాలని , అవార్డు పాస్ చేసి ఇరిగేషన్ అధికారులకు స్థలం అప్పగించాలని సూచించారు. అనంతరం కర్నెతాండ సందర్శించి అక్కడ నీస్తున్న వృద్ధాశ్రమ భవనం, నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ భవనానికి విద్యుత్, దర్వాజలు త్వరగా అమర్చి పనులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ సహాయ ఇంజనీర్ ను ఆదేశించారు. జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ప్రత్యేక అధికారి సుధీర్ రెడ్డి, జి.సి.డి. ఒ శుభలక్ష్మి, ఘనపూర్ తహసిల్దార్ పాండు, ఎంపిఒ తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు బియ్యం ఇవ్వని మిలర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు:- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్06 శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ ఛాంబర్ లో సివిల్ సప్లయి అధికారులతో సి.యం.ఆర్ రైస్ పై సమీక్ష నిర్వహించారు. బియ్యం ఇస్తున్న రైస్ మిల్లులను ప్రశంసించారు. వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వకపోవడం అనేది సరికాదని దీనివల్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. బియ్యం ఇవ్వకుండా మొండిగా ఉన్న రైస్ మిల్లులు అబ్రార్ ఇండస్ట్రీ, సత్య ఇండస్ట్రీ తిరుమల ఇండస్ట్రీ, శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీ లపై కేసులు నమోదు చేయాలని సూచించారు. ఎన్నిసార్లు చెప్పినా వినకుండా వడ్లు తీసుకొని బియ్యం ఇవ్వని రైస్ మిల్ యజమానులపై వెంటనే కేసులు బుక్ చేయాలని సివిల్ సప్లయి అధికారులను ఆదేశించారు. రైస్ మిల్లుల పై చర్యలు తీసుకోకుండ కాలాయాపన చేస్తున్న సివిల్ సప్లై అధికారులపై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు. వరి ధాన్యం తీసుకొని రైస్ మిల్లులో ధాన్యం లేని రైస్ మిల్లులపై సమీక్ష. నిర్వహించారు. ఇప్పుడు బియ్యం ఇవ్వని రైస్ మిల్లులు ఇక నుండి ధాన్యం ఇవ్వవద్దని సివిల్ సప్లై అధికారినీ ఆదేశించారు. ఇప్పటికే ఫారం 2 ద్వారా నోటీస్ ఇచ్చిన మిల్లులకు ఫారం 3,4 ద్వారా నోటీస్ జారీ చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, డి.యం. ఇర్ఫాన్, డి టీలు పాల్గొన్నారు.

## బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎనిమిదవ డివిజన్ కబురుస్తాన్ ప్రహరీ గోడకు 20 లక్షలు, కృతజ్ఞతలు తెలిపిన ఈ కుతుబ్షాహీ మసీద్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6 ( నిజం న్యూస్) శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి నియోజకవర్గం లోని బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లో ముస్లింలకు కబ్రస్థాన్ ప్రహరీగోడ కొరకు 20 లక్షల నిధులను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయడంతో కృతజ్ఞతగా "-ఈ-కూతుబ్ షాహీ మస్జీద్" లో ముస్లింలు ఏర్పాటు చేసిన అభినందన సమావేశంలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్. ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ బింగి జంగయ్య యాదవ్ చీరాల నర్సింహా సుమన్ నాయక్ కొత్త కిషోర్ గౌడ్ జంగా రెడ్డి కృపా సాగర్ గుర్రాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ వీరుడు నేల తల్లి ఒడిలో...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6,( నిజం న్యూస్) ఓ తెలంగాణ ఉద్యమ వీరుడు.. నేల తల్లి ఒడిలో.. నేలకొరిగిన వేళ.. పంచభూతాలు ప్రణమిల్లుతున్న తరుణం.. ఉద్యమ వీరులకు నిత్యం కనిపించే" సూర్య చంద్రుల లాంటి వారు" ప్రతి తెలంగాణ ఉద్యమ బిడ్డ..అభిమానుల గుండెల్లో కొలువైన దీరులు.. ఒక ఉద్యమ వీరులు.. ఒక ఉద్యమ కెరటం. యువ ఉద్యమ కిశోరాలకు కొండంత అండ..మీరు లేనిదే తెలంగాణ రాష్ట్రం రాలేదు..తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి ఆసరాగా నిల్చోని .ఆపదలో ఉన్నవారిని ఆదుకున్న శూరులు. తెలంగాణ ఉద్యమానికి ఎదురొడ్డి.. ముందుకు సాగినఉద్యమాభిమానులు.. మిమ్ములను రాజకీయంలో కొంతమంది ఓడించినా.. ప్రజల గుండెల్లో మాత్రం చెరగని ముద్రతో నిలిచారు. ఒక వీరుడు.. ఒకదీరుడు.. నేలకొరిగినా.. ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరకాలం చిరస్థాయిగా నిలిచిపోతాయి. దివంగత నేత.. శ్రీ జిట్ట బాలకృష్ణారెడ్డి ..మీ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు....మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుకుంటూన్నాము

## సీనియర్ సిటిజన్స్ కార్యాలయం ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6 ( నిజం న్యూస్ )డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని లక్ష్మి పురం కాలనీ లో సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ కి ఈ కార్యాలయం ఎంత గానో ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6,( నిజం న్యూస్) శ్రీ వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా జి హెచ్ ఎం సి ఆధ్వర్యంలో మల్లాపూర్ డివిజన్ వార్డ్ కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో వార్డ్ అధికారి రాజు గౌడ్ స్థానిక నాయకులు, వివిధ కాలనీ వాసులు పాల్గొన్నారు

## రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువనేత జూపల్లి అరుణ్ జన్మదిన వేడుకలు



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్ 06 కేక్ కట్ చేసి మొక్కలు నాటిన శ్రేణులు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత మరియు మాజీ ప్రజాప్రతినిధులు యన్మన్ బెట్ల నాగరాజు. పసుపుల నర్సింహ. పిన్నంశెట్టి శేఖర్. నయీమ్. మేకల రాముడు. కమలాకర్ రావు. అన్వర్. ఖాదర్ పాషా. వంగ రాజశేఖర్ గౌడ్. బోరేల్లి మహేష్. శివ. ఎల్లగౌడ్. సీఆర్పీఎఫ్ రమేష్. కబీర్. జగతి. చంద్రశేఖర్ శెట్టి. కిరణ్. అఖిల్. వెంకట్ రాజు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నగిరి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..బి

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు



నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (నిజం న్యూస్) సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా జిల్లాస్థాయిలో తేదీ 5-09-2024 ఆర్ డి ఓ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యా అవార్డులు ఇవ్వడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్ నుండి శ్రీమతి మంగళ ఎస్సే హిందీ గారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇవ్వడం జరిగింది జిల్లా పరిషత్ ఉన్న పాఠశాల ఆవరణలో శ్రీమతి మంగళ గారికి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పూలమాల మరియుశాలువతో సన్మానించడం ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భారతి మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయురాలకు అవార్డు రావడం వల్ల విద్యార్థులకు ఇంకా రెట్టింపు ఉత్సవంతో విద్యను బోధించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము హెచ్ భాను ప్రకాష్ లక్ష్మణ్ నరసింహ ప్రతాప్ శశిరేఖ నిర్మల శిరీష మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులను పూజించాలి పర్యావరణాన్ని రక్షించాలి

### - జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6( నిజం న్యూస్ )మట్టి వినాయకులను పూజించాలి పర్యావరణాన్ని రక్షించాలి అని స్టాండింగ్ కమిటీ మెంబర్ చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం లో వివిధ కాలనీ ప్రతినిధులకు ఉచిత మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూపర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి విగ్రహాలను పూజించడమే శ్రేయస్కరం అని ప్రకృతి వరప్రసాదమైన మట్టితో చేసిన విగ్రహాలనే ఉపయోగించాలి, మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణ సమతుల్యతను కాపాడుదాం అని ఎవరికైనా వినాయకులు కావాలంటే వార్డ్ కార్యాలయం వద్ద కి రావాల్సిందిగా ఆమె తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎదుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్, చేర్యాల శ్రీనివాస్ , బాణాల నారాయణరెడ్డి, రామాంజనేయులు,రవీందర్ గౌడ్,ఎండి హనీఫ్ , బాలకృష్ణ, శ్యామ్,మొదలగు వారు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం రజిత పరమేశ్వర్ రెడ్డి

### - మట్టి వినాయకులను పంపిణీ చేసిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6( నిజం న్యూస్ )జీ హెచ్ ఎం సీ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ఉప్పల్ లో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు ఉప్పల్ లోని వీటీ కమాన్ వద్ద శుక్రవారం గణపతులను రజిత పరమేశ్వర్ రెడ్డి ,పరమేశ్వర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ ,లింగంపల్లి రామకృష్ణ ,తుమల్ల దేవి రెడ్డి ,తోకట రాజు ,బాకారం అరుణ్ , పాలడుగు లక్ష్మణ్, గొరిగ మహేష్ ,బజార్ నవీన్ గౌడ్ ,సి డి వెంకట్ ,అన్వర్ ,తుమ్మల రాజేందర్ రెడ్డి ,గజల్లా వెంకట్ రెడ్డి హరి బాబు ,నాగూర్ బాషా ,రంగుల శేఖర్ ముదిరాజ్ ,వంశీ జీతూ నరేష్ , ఢిల్లీ చంద్రశేఖర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు

## నూతన కమ్యూనిటీ హాల్ భవనానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 6,( నిజం న్యూస్)డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జి ఆర్ రెడ్డి నగర్ లో నూతనంగా 30 లక్షల నిధులతో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు ,డివిజన్ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ఏ ఈ కీర్తి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా నగర్ లే అవుట్ కాలనీ ప్రారంభోత్సవం



రామగుండం సెప్టెంబర్ 6, నిజం న్యూస్. రామగుండం పారిశ్రామిక కేంద్రంలోని,దుర్గా నగర్ లేఅవుట్ కాలనీ, లాంచ్ భవన ప్రారంభోత్సవ, కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసీ రిబ్బన్ కట్ చేసిన,మనాలి ఠాగూర్ దుర్గా నగర్ లేఅవుట్ కాలనీ లంచ్ భవన కమిటీ వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నాకు ఒక అవకాశం ఇచ్చినందుకు రామగుండం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తాను.నాకు సహకరించండి ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు.ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ గారు మాట్లాడుతూ.. రామగుండం శాసనసభ్యుడిగా నాకు అవకాశం కల్పించినందుకు మీ అందరికీ కూడా ధన్యవాదాలు తెలుపుతున్నా..గత పాలకులు పరిపాలన చేయడం వలన,ఈ రాష్ట్రం అప్పుల పాలైంది.అయినప్పటికీ రామగుండం నియోజకవర్గాన్ని 100 కోట్లతో అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మరియు ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబుకి,రామగుండం నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతూ..ఉన్న రామగుండంలో 800 మెగావట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ను శ్రీకారం చుట్టం అన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గా నగర్ లేఔట్ కాలనీ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,వివిధ డివిజన్ల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన గిరిజన బిడ్డ కొర్ర బాలుకు గ్రామస్తుల ప్రస%శీ%శలు



చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 6(నిజం న్యూస్ ) చెన్నారావుపేట్ మండలం, కొర్రతండా (ఎల్లాయిగూడెం) వ్యవసాయ కుటుంబానికి చెందిన కొర్ర చత్రు-పూలమ్మ కుమారడు కొర్ర బాలు ఎమ్ ఎఫ్ ఆర్ డి నుండి నేషనల్ ఫెలోషిప్ కు ఎంపికై ప్రొఫెసర్ వివేకానంద ముఖేర్జీ గైడెన్సులో "అమెండెడ్ వెర్సిఒన్స్ అఫ్ స్టూడెంట్ సైకాలజీ బేస్డ్ ఆప్టిమైజషన్ అల్గోరిథం ఫర్ డిస్ట్రిబ్యూటెడ్ జనరేషన్ ఆలోకేషన్ ఇన్ రేడియాల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంమ్ " అనే అంశం పై పరిశోధనకు గాను ధన్బాద్ లోని నేషనల్ ప్రెస్టీజియస్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ (ఇండియన్ స్కూల్ అఫ్ మైన్స్), ధన్బాద్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ నందు డాక్టర్ అఫ్ ఫిలాసఫీ డిగ్రీ పూర్తి చేసి డాక్టరేట్ పట్టా అందుకున్నారు. రీసెర్చ్ స్టూడెంట్ గా ఇంటర్నేషనల్ ప్రెస్టీజియస్ జర్నల్స్ లో తన రీసెర్చ్ టాపిక్ పై సిక్స్ రీసెర్చ్ ఆర్టికల్స్ ని పబ్లిష్ చేసాడు.ఆంధ్ర ప్రదేశ్ లోని శ్రీశైలం గవర్నమెంట్ పాలిటెక్నిక్ లో డిప్లొమా డిగ్రీ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ లో పట్టభద్రుడయ్యారు. తెలంగాణ లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, వరంగల్ లో బ్యాచ్లర్ డిగ్రీ ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్లో పట్టభద్రుడయ్యారు. ఝూర?ండ్ లోని ఐఐటీ ధన్బాద్ లో మాస్టర్ డిగ్రీ ఇన్ పవర్ సిస్టంమ్ ఇంజనీరింగ్ లో పట్టభద్రుడయ్యారు.అతను తన డిప్లొమా సమయంలో బంగారు పతకాన్ని పొందాడు మరియు ధన్బాద్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ సమయంలో బంగారు పతకాన్ని సాధించాడు. చాల మారుమూల గ్రామం నుండి ఐఐటీ లో మాస్టర్ అండ్ డాక్టరేట్ పట్టా పొందినందుకు గ్రామస్థులు తమ ఆనందాన్ని వ్యకతం చేసారు. ప్రస్తుతం, నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ, తాడేపల్లిగూడెం, ఆంధ్ర ప్రదేశ్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ (అదొక్ ) గా పని చేస్తున్నాడు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



గార్ల, సెప్టెంబర్ 7, నిజం న్యూస్:- గార్ల మండలంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ స్థానిక ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చే స్థానిక సొసైటీ ఆఫీస్ నందు లబ్ధిదారులకు సెప్టెంబర్ 7న పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని వివిధ గ్రామాల నుండి సుమారు 64 మంది వరకు లబ్ధిదారులు పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య తో పాటు గార్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు ధనియాకుల రామారావు, సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు సంబంధిత అధికారులకు పాల్గొన్నారు. సభ అనంతరం వామపక్ష నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో పాకాల ఏటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, మరియు స్థానిక హాస్పిటల్స్ సమస్యలపై, గోపాలపురం రూట్స్ స్మశాన వాటికకు దారి తదితర సమస్యలపై సిపిఐ సిపిఎం ఎన్ డి నాయకులు, ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రాలు అందజేశారు.

## మట్టి విగ్రహాలను పూజిద్దాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...

### - జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:మట్టి విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ ను వరిరక్షించడంతో పాటు వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రజలను కోరారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకరటి. ఎస్. తన ఛాంబర్స్‌లో బాల సదనం బాలికలకు, అంగన్‌వాడీ టీచర్లకు మట్టి వినాయక విగ్రహాలను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఅందరికీ గణేష్ ఉత్సవాల సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఆ విఘ్నేశ్వరుడు మీ జీవితాల్లో ఎలాంటి విఘ్నాలు లేకుండా శుభం కలిగేలా ఆశీర్వాదం ఉండాలన్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనక విగ్రహాలతో వాతావరణ కాలుష్యంతో చిన్న వయసులోనే క్యాన్సర్, డయాబెటిస్, గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, వ్యాధులు వస్తున్నందున ప్రజలు ఇప్పటినుండి మార్పులు చేపట్టి భవిష్యత్ తరానికి మంచి వాతావరణం అందించాలని అన్నారు. మట్టి వినాయకులు పెడితే ఆశీర్వాదం పుణ్యం ఎక్కువ ఉంటుందని, అందరూ మట్టి వినాయకులు పెట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూవో స్వర్ణ లత లెనినా, సీడీపీఓ శిరీష, సూపర్‌వైజర్ కావ్య, చిల్డ్రన్స్ హోంసూపరింటెండెంట్ సుమతి, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారిణి కృష్ణవేణి, ఏవోటీలు, చిల్డ్రన్‌హోమ్ బాలికలు పాల్గొన్నారు.

# రామగుండం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కళ్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ

రామగుండం సెప్టెంబర్ 6,నిజం న్యూస్.ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట ఎమ్మెల్యే అన్నారు.ప్రతి ఆడబిడ్డ అభ్యున్నతే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం.06/09/2024 శుక్రవారం అనగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 91 చెక్కులు,రూ.91లక్షల పదివేల,56 రూపాయలు కళ్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో.. కలిసి చెక్కులు పంపిణీ చేశారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజాపణలో భాగంగా కళ్యాణ్ లక్ష్మీ ,షాదీ ముభారక్ చెక్కులను మూడో విడతగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ప్రతి ఆడబిడ్డ అభ్యున్నతే ప్రజా ప్రభుత్వం ఉద్దేశం. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి మహిళా ఆత్మగౌరవంతో జీవిస్తున్నారు.బడ్జెట్లో మహిళలకు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి మహిళ అభ్యున్నతే మా ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని ఇందిరమ్మ రాజ్యంలో రానున్న రోజుల్లో మహిళా సాధికారత రాజ్యాంగ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అన్నారు. రామగుండం అభివృద్ధి కోసం,800 వందల మెగావట్లవిద్యుత్ పవర్ ప్లాంట్ శ్రీకారం చుట్టారు.నిరుద్యోగులు ఎవరు కూడా ఆధర్య పడకూడదు.ధైర్యంగా ఉండండి నేనున్నాను అని అని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో నియోజకవర్గంలో పలు దఫాలుగా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. గతంలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు ప్రభుత్వం అందించే పథకాలలో కొన్ని





అందకపోవడంతో తిరిగి మూడోవ విడత కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందించిన పాపాన పోలేదని మండిపడ్డారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హులైన నిరు పేదలందరికీ,రేషన్ కార్డు అందించే విధంగా కృషి చేస్తుందని అభయమిచ్చారు. సబ్బండ వర్గాల ప్రజలకు మేలు చేసేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ చేసే మంచి పనులను ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలకు తెరలేపాయని,వారికి ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.ప్రజల కోసమే తాము పని చేస్తామని,ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామగుండం తహసీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు,మేయర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో ని మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించిన రామగుండం సీపీ

రామగుండం సెప్టెంబర్ 5,నిజం న్యూస్. వినాయక మండపాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్ లో అనుమతులు తీసుకోవాలి:పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. వినాయక చవితి,నవరాత్రి ఉత్సవాలు,గణేష్ నిమజ్జనం,మిలాద్ ఉన్ నబి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి. పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్ మరియు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ తో కలిసి పెద్దపెల్లి పట్టణంలో పర్యటించి వినాయక నిమజ్జనం కార్యక్రమానికి సంబంధించి మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించి నిమజ్జనం రోజు క్రేన్స్ ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేయాలి,నిమజ్జనానికి వచ్చే వాహనాల రూట్ ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ మరియు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు గురించి మున్సిపల్ కమిషనర్ మరియు పోలీస్ అధికారులతో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి,మిలాద్-ఉన్-నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.అదేవిధంగా పోలీస్ స్టేషన్ల వారీగా కూడా పీస్ కమిటీ, మండపాల నిర్వాహకులతో కోఆర్డినేషన్ సమావేశాలు డీసీపీ, ఏసీపీ,సీఐ,ఎస్ఐ స్థాయిలో నిర్వహించడం జరిగిందని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు.ఆన్లైన్ నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం





చేస్తామని,కమిషన్ పరిధిలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలుస్తుందని మరియు,నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. అదేవిధంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన అల్లాలను దృష్టిలో పెట్టుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈరోజు శుక్రవారం కావున ముస్లిం సోదరులు నమాజ్ కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలో భాగంగా మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండపాల వద్ద ఎలాంటి డీజేలకు పర్మిషన్ లేదని భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని,ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా,కించపరిచే విధంగా,లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపెల్లి ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ని సందర్శించి,వినాయక మండప నిర్వాహకులతో సీపీ గారు జరిగింది. సిపి వెంట పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్,పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనోత్సవాలు ఈ ఏడాది ఘనంగా నిర్వహించాలి

### - ఎలాంటి ఇబ్బందులు కలగకూడదు రామగుండం ఎమ్మెల్యే



రామగుండం సెప్టెంబర్ 6,నిజం న్యూస్.రామగుండం పారిశ్రామిక కేంద్రంలో గణేష్ నిమజ్జనోత్సవాలు ఈ ఏడు మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు.గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖలు ,ప్రభుత్వ రంగ సంస్థలు అధికారులు,ఉత్సవ కమిటీ ప్రతినిధులతో శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగాఎం ఎల్ ఎ మాట్లాడుతూ..ఉత్సవాల నిర్వహణలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని,ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.గణపతి నవరాత్రులు ప్రారంభం అవుతున్న శనివారం నుండే పండుగ వాతావరణం కనిపించేలా నగరంలోని అన్నీ కూడళ్లను రంగు రంగుల సిరీస్ బల్బులతో అందంగా అలంకరించాలని అన్నారు.ఆయా సంస్థలు తమకప్పగించిన అన్ని పనులను సకాలంలో బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఉత్సవాలు ప్రశాంత%శీ%గా జరిగేలా సహకరించాలని కోరారు.నిమజ్జనం రోజున గోదావరి బ్రిడ్జ్ ,ప్రధాన చౌరస్తా లలో అదనపు లైటింగ్ కు అవసరమైన అదనపు ట్రాన్స్ ఫార్మర్ లు , లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్ పి డి సి ఎల్ అధికారులను ఆదేశించారు.సింగరేణి సంస్థ కూడా ప్రధాన రహదారుల వెంబడి అదనపు లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.గోదావరి బ్రిడ్జ్ పై నుండే విగ్రహ నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా అవసరమైన ప్లాట్ ఫామ్ లు,సిబ్బంది,యంత్రాలు, ఇంధనం అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు.మంచిర్యాల జిల్లా వైపు నుండి కూడా నిమజ్జనానికి వాహనాలు గోదావరి బ్రిడ్జ్ వద్దకు రానున్న దృష్ట్యా తదనుగుణ%శీ%గా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా,వాడకం నిరోధించడానికి పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా సాధ్యమైన%శీ%త వరకు గణపతి విగ్రహాల పరిమాణానికి తగినట్లుగా చిన్న వాహనాలనే రథాలుగా ఉపయోగించాలని కోరారు.మున్సిపల్,పోలీస్ శాఖలచే ధృవీకరించబడి ప్రభుత్వ అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గోదావరి నది ప్రవాహ తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఎవరూ నదిలోకి దిగవద్దని సూచించారు.రోడ్లపై తిరుగుతున్న ఆవులను,ఎద్దులను గోశాలలకు తరలించాలని ఆదేశించారు.గోశాల నిర్వహణకు ము%శీ%దుకు వస్తే స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ఎ సి పి రమేష్ మాట్లాడుతూ..డి జే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిమజ్జనం విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని రెండు షిఫ్ట్ లలో సర్దుబాటు చేసి కార్యక్రమం ముగిసేనతవరకు అంతరాయం లేకుండా కొనసాగేలా చూడాలని ఆయా సంస్థల అధికారులను కోరారు. మండప నిర్వాహకులు తమ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి,బాల రాజ్ కుమార్, కొలిపాక సుజాత,పెద్దెల్లి తేజస్విని ప్రకాష్,ముస్తఫా,ఎ సి పి( ట్రాఫిక్ ) నర్సింహులు,వన్ టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి,టూ టౌన్ సి ఐ ప్రసాద రావు,ట్రాఫిక్ సి ఐ రాజేంద్ర ప్రసాద్,తహశీల్దార్ కుమార స్వామి,సింగరేణి ఎస్ ఇ చంద్ర శేఖర్,డిప్యూటీ ఎస్ ఇ జే, శ్రీనివాస్,వసంత కుమార్,ఎన్ టి పి సి అధికారి సూర్యనారాయణ, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు,శుక్లా, వంశీ కృష్ణ ,డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమోద్ కుమార్,ఎన్ పి డి సి ఎల్ - హరీష్ ఎ ఇ ఫైర్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ, నాయకులు పాతపెల్లి ఎల్లయ్య ,విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు అయోధ్య రవి,వెంకన్న ,భజరంగ్ దళ్ ప్రతినిధి సంపత్ యాదవ్,ఉత్సవ కమిటీ ప్రతినధి జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీసనల్ వైద్య శిబిరాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్ 6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: జిల్లావ్యాప్తంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ దృష్ట్యా , ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నందున ,ఈరోజు ములుగు మండలం చిన్న గుంటూరు పల్లెలో డాక్టర్ రవళి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య తనిఖీ చేయడం జరిగింది. అంతకుముందు గ్రామంలో వీధుల వెంబడి పర్యటించి, 20 ఇళ్లను వైద్యురాలు డాక్టర్ రవళి మరియు ఏఎన్ఎం ఉమా, తిరుపతమ్మ లతో కలిసి డిఎం హెచ్ఓ, ఇళ్లల్లో మీరు నిల్వ ఉన్న పాత్రలను ,దోమ యొక్క లార్వా ఉందా లేదా అని పరిశీలించడం జరిగింది. ఈ పరిశీలనలో ఐదు ఇళ్లల్లో లార్వా ఉన్నట్లు గుర్తించి ఆశాను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి,మందలించడం జరిగింది. అలాగే సంబంధిత ఇంటి యజమానులకు, కుటుంబ సభ్యులకు లార్వా యొక్క పెరుగుదల, వాటి వల్ల దోమలు పెరిగి, వ్యక్తుల అనారోగ్యానికికారణమవుతుందని అవగాహన కల్పించడం జరిగింది. తర్వాత సీతారామాంజనేయ అన్నదాన ఆశ్రమం దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 25 మందికి





వైద్యం అందజేయడం జరిగింది. వీరిలో ఎవరికి జ్వరం లేదని బిపి షుగర్ ఇళ్ల నొప్పులు మాత్రమే ఉన్నట్లు డి ఎం ఎన్ హెచ్ ఓ గుర్తించారు. అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్నాం మొత్తం క్యాంపులు ఇప్పటివరకు 197 క్యాంపు నిర్వహించగా 9158 ఓపి చూసి అందులో కేసులు 965 గా గుర్తించడం ఉమా తిరుపతమ్మ హెల్త్ అసిస్టెంట్ భాస్కర్ ఆశ కవితలు పాల్గొన్నారు.

## పంట నష్టం వివరాలు సేకరణ...

**- జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్.**



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్ 6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యురో:భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో దెబ్బతిన్న పంటలు, ప్రాథమిక అంచనా వివరాలు ప్రభుత్వానికి పంపడం జరిగినదనిజిల్లా వ్యవసాయ అధికారి వి. సురేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మూడు మండలాల్లో వరి పంటకు నష్టం వాటిల్లింది. మూడు రోజుల పాటు ఏకధాటిగా కురిసిన వర్షంతో వరి పంట నీటిలో మునిగిపోవడం, ఇసుక మేటలు వేయడంతో రైతులు వరి పంట కోల్పోయారు. వర్షం కారణంగా దెబ్బతిన్న పంటల రైతులను అన్ని విధాలుగా ఆదుకోడానికి ప్రభుత్వం నివేదికలు కోరినదని, జిల్లాలో సెప్టెంబర్ మొదటి వారంలో భారిగా కురిసిన వర్షాలకు గోవిందరావుపేట మండలంలో 485 రైతులకు చెందిన 610 ఎకరాల వరి పంట దెబ్బతినగా, తాడ్వాయి మండలంలో 625 రైతులకుచెందిన900 ఎకరాలు, ఏటూరునాగారం మండలంలో 20 రైతులకు చెందిన 30 ఎకరాల వరి పంట, జిల్లా లో మొత్తం1130 రైతులకు చెందిన 1540 ఎకరాలాలో పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేయడం జరిగిందని ప్రభుత్వానికి పంపడం మైనదని జిల్లా వ్యవసాయ అధికారి వి. సురేష్ కుమార్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తిరణ అధికారి పంట నష్టం జరిగిన పొలాలను పరిశీలించి 33 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం జరిగిన రైతులవివరాలుసేకరిస్తున్నామని ఆయన తెలిపారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన టియుడబ్ల్యూజే (ఐజేయు) నాయకులు

**- జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూములను మంజూరు చేసేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి..**



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 06 (నిజం చెబుతాం)గూడూరు: గూడూరు మండలం మచ్చర్ల శివారు తార్య తండాలో జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్ నాయక్ ను శుక్రవారం టీయూడబ్ల్యూజే( ఐజేయు) గూడూరు మండల కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. హుస్సేన్ నాయక్ ను శాలువా ,మెమొంటోతో ఘనంగా సన్మానించడం జరిగింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. గూడూరు ఏజెన్సీ మండలంలో జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూములు కేటాయించేందుకు కృషి చేయాలని కోరగా హుస్సేన్ నాయక్ సానుకూలంగా స్పందించారు. ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూములు మంజూరు అయ్యేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. నిస్పాక్షితపాతంగా వార్తల సేకరణ చేసి జర్నలిస్టులు ప్రజల పక్షం నిలువాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ జర్నలిస్టులు సమాజాభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టియుడబ్ల్యూజే( ఐజేయు) మండల అధ్యక్షులు గుర్రపు యకాంబ్రం, జిల్లా ఉపాధ్యక్షులు కోరె పాపయ్య, మండల ప్రధాన కార్యదర్శి భూక్య మంగీలాల్, మండల కోశాధికారి కుందూరు కరుణాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బోడ రాజు, కన్న వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శులు ఎండి యాకూబ్ అలీ, ఈసం సురేష్, కార్యవర్గ సభ్యులు సదువాల వీరస్వామి, భూక్య నరసింహ, బానోత్ నరసింహ, భీమగాని యాదగిరి, గంధసిరి రవీందర్, బూరుగు నవనీత్ కుమార్, ఎల్లెంకి వెంకటేష్, పానుగంటి అజయ్ కుమార్, మంతాపురం యాకయ్య, రాయపురం సంపత్, శ్రీనివాస్, బ్రహ్మాచారి పాల్గొన్నారు.

## ప్రజా సేవలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ



ఏటూరునాగారం(వెంకటాపురం) సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా వెంకటాపురం మండలం బీసీ మర్రిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ వద్ద విష జ్వరాలు సంభవిస్తున్నాయని ములుగు జిల్లా దిశ అధ్యక్షురాలు పెనుమచ్చ మాదురి ద్వారా విషయం తెలుసుకున్న చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చిడెం సాయి ప్రకాష్ డబల్ బెడ్ రూమ్ ఏరియా మొత్తం బ్లీచింగ్ చల్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఫౌండర్ చిడెం సాయి ప్రకాష్, సాయి తేజ,ములుగు జిల్లా దిశ అధ్యక్షురాలు పెనుమచ్చ మాధురి రావుల నరేంద్ర కుమార్ రాధాకృష్ణ, యాసం రమేష్,చెన్నం,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు సీమంతాలు




గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 06 (నిజం చెబుతాం) గూడూరు మండలం చక్రు తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రం శుక్రవారం గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు సెప్టెంబర్ పోషక మాస ఉత్సవాల భాగంగా అంగన్వాడి కేంద్రంలో పోషక మాసం పై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి అంగన్వాడీ టీచర్ ఇందిరమ్మ ఆయా కొమ్మి ఆశా వర్కర్ వీరమ్మ తల్లులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

# వర్షం వలన నష్టపోయినవారిని ఆదుకుంటాం...

**- ఎంపీ బలరాంనాయక్..**

ఏటూరునాగారం సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా ఏజెన్సీలో మండలాలలో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ఏజెన్సీ ప్రజల కోసం తక్షణ తాత్కలిక అర్థిక నష్టపరిహరంగా ముఖ్యమంత్రీ రేవంత్ రెడ్డి 5 కొట్ల రూపాయాలు ప్రకటించేలా కృషి చేస్తానని మహబూబాబ్ ఏంపీ బలరాం నాయక్ అన్నారు. శుక్రవారం రోజున ఏటూరునాగారం మండలంలోని వరద ముంపు ప్రాంతాలైన ఏజెన్సీ గ్రామాలలో ఏంపీ బలరాం నాయక్ అకస్మీక పర్యటన చేశారు. గత వారం రోజులుగా ఏడ తెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలతో ములుగు జిల్లాలోని ఏజెన్సీ గ్రామాలలోని ఏర్పడిన నష్టన్ని అయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యలయంలో నిర్విహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లడుతూ..గత వారం రోజులుగా కుండపోత వర్షాలు కురుస్తున్నాయని, మహబూబాబాద్, ములుగ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు.భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ఖమ్మంలో పర్యటించారన్నారు.కాగా తాత్కలిక నష్టాపరిహంగా ఖమ్మం,కోత్తగూడెం,సూర్యపేటకు 5 కోట్లు ప్రకటించారని అన్నారు. అలాగే భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లాలోని బుటారం, నార్లపూర్ గ్రామాలలో ఇళ్లు కోట్టుకుపోయాయని, చాలా చోట్ల రోడ్లు ద్వంసం అయ్యాయని అన్నారు. కొన్ని ప్రాంతాలలోని ఇళ్లలోకి నీరు చేరి నష్టం వాటిల్లినట్లుగా తమ దృష్టికి వచ్చిందన్నారు. కాగా ములుగు జిల్లా కు తాత్కలిక నష్ట పరిహరంగా 5కోట్లు ప్రకటించేలా మంత్రీ సీతక్కతో కలిసి ముఖ్యమంత్రి దృష్ఠికి తీసుకెళతానని తెలిపారు. అంతే కాకుండా భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ఏజెన్సీ గ్రామ ప్రజలకు



నిత్యవసర సరుకులు, తక్షణ నష్టపరిహరంగా 10 వేలు అందేలా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు, తదితర మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# కురవి పెద్ద చెరువు కట్టను వెంటనే పునర్నిర్మానం చేయాలి...

**- ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిర్యాల శ్రీనివాస్.**



కురవి,నిజంచెపుతాం,సెప్టెంబర్,06:గత కొద్ది రోజులుగా తెలంగాణ రాష్ట్రంలోని ఎడతెరిపి లేని వర్షం కురవడంతో రాష్ట్రంలోని ప్రజలు వరదల దాటికి చిన్న భిన్నం అయ్యారు అన్ని అన్నారు.ఈ సందర్భంగా విలేకరు సమావేశాల్లో మాట్లాడుతూ....మండల కేంద్రంలోని గత కొద్ది రోజులుగా కురిసిన వర్షనికి కురవి పెద్ద చెరువు కట్ట తెగిపోవడం జరిగిందన్నారు. దానికి సంబంధించిన అధికారులు ఇంతవరకు పెద్ద చెరువు కట్ట మరమ్మతులు చేపట్టడంపై అంతర్యం ఏంటో అని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మిర్యాల శ్రీనివాస్ ఆరోపించారు.ఉమ్మడి మండల కేంద్రంలోని 48 గ్రామపంచాయతీ ఉన్న అందులోని కురవి గ్రామపంచాయతీ ముఖ్యమైందంటూపేర్కొన్నారు.కట్ట తెగి ఎన్ని రోజులు అవుతున్న మండల అధికారులు ఎందుకు పునర్మాణం చేయడం లేదని మండిపడ్డారు.సెప్టెంబర్ 7న,వినాయక చవితి పండుగ వస్తున్న



సందర్భంగా పెద్ద చెరువు ముఖ్యం దానికి సరైన రహదారి నిర్మించాలన్నారు.వినాయకుని ప్రతిష్ట చేసి తొమ్మిది రోజులు భక్తులు భక్తిశ్రద్ధలతో మొక్కుకొని ఈ చెరువులోనే వినాయక నిమజ్జనం చేయడం జరుగుతుందన్నారు.కాబట్టి గత ఆరు నెలలుగా పంచాయితీ ఎలక్షన్లు లేక స్థానిక సర్పంచులు,వార్డు నెంబర్లు లేకపోవడంతో గ్రామంలోని పారిశుద్ధ్య పనులు "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే "అనే విధంగా పనులు చెయ్యకపోవడం వలన సైడ్ డ్రైనేజీ లు తీయక చెత్త చెదారం చేరి దోమలు ఎక్కువై బీజింగ్ పౌడర్ చల్లకపోవడం వలన దుర్వాసనతో వార్డు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సైడ్ డ్రైనేజీ చుట్టుపక్కల దోమల చేరి సాయంత్రం వేళలో ఇండ్లలోకి ఎక్కువగా చేరి కుడుతున్నాయని అన్నారు. దోమల నివారణ గ్రామపంచాయతీలోని దోమల మందు పిచికారి,చేయక చెత్తాచెదారాన్ని శుభ్రం చేయక పారిశుద్ధ్య నిర్లక్ష్యం వల్లన గ్రామాల్లోని ప్రజలు డెంగు,మలేరియా,వైరస్,సీజన్ వ్యాధులతో మండలంలోని ప్రజలు అనారోగ్యంతో ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు.మండలంలోని స్పెషల్ అధికారులును,గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులను నియమించి వారికి అధికార బాధ్యతలు ప్రభుత్వం అప్పజెప్పితే గ్రామంలోని వర్షా ప్రభావతం వల్ల ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుతున్నార కనీసం కన్నెత్తైనా చూడట్లేదని,మండలంలోని గ్రామాల్లోని అధికారులు పర్యవేక్షణ చేసి సందర్శించే దాఖలు లేవన్నారు.మండల కేంద్రంలోని ఆడపడుచుల ఇష్టంగా బతుకమ్మ పండుగ ఘనంగా జరుపుకుంటారు.ఈ పండుగ పెద్ద చెరువు కట్టపై ఆడపడుచులు ఒకచోట చేరి బతుకమ్మ పేర్చి ఆటపాటలతో ప్రతి ఏటా వారి ఇష్ట దైవాన్ని కొలుచుకొని సంబరాలు జరుపుకుంటారు.అలాంటి ముఖ్యమైన పెద్ద చెరువు కట్టని అధికారులు ఇంతవరకు సందర్శించి కట్ట మరమ్మతులు చేయకపోవడంపై నిర్లక్ష్యం ఎందుకు చేస్తున్నారంటూ అధికారులపై మండిపడ్డారు. ఇదే ఇలా జరుగుతే కురవి ఎమ్మార్పీఎస్ సంఘం నుండి పెద్ద ఎత్తున ప్రభుత్వ అధికార ఆఫీసు ముందు ధర్నా చేయడం జరుగుతుందని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి పెద్ద చెరువు కట్ట పునర్మాణం చేసే దిశగా వారిబాధ్యతలు చేపట్టాలన్నారు.

# అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్యం అందించాలి

**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
**- టిపా స్కానింగ్ సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలి.**

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్లకు మెరుగ్గా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. వైద్య అధికారులను ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో వైద్య ఆరోగ్యశాఖ కార్యక్రమాలు, నేషనల్ హెల్త్ మిషన్ లో నిర్వహిస్తున్న కార్యక్రమాలపైవైద్యాధికారులతో రివ్యూ నిర్వహించారు.ముందుగా వర్షాకాలం కొనసాగుతున్నందున ఈ కాలంలో వచ్చే వ్యాధులకు సంబంధించిన కార్యక్రమం పైన సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ నీ ప్రస్తుత డెంగ్యూ కేసులు మలేరియా కేసులుఎక్కడనమోదవుతున్నాయి వాటిని ఏ విధంగా పర్య వీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఎన్ని కేసులు ఉన్నవి ఇకముందు ఏవిధంగా కార్యాచరణ తయారు చేసుకుంటున్నారని సమీక్షించగా, జిల్లాలో ప్రతి



గ్రామంలో ఆశా ద్వారా అవగాహన కార్యక్రమం ఇంటింటి లార్వా సర్వే వైద్యాధికారుల మెడికల్ క్యాంప్స్ గ్రామపంచాయతీలచే సానిటేషన్ యాక్టివిటీ చేస్తున్నామని ప్రోగ్రాం ఆఫీసర్ తెలిపారు. నేషనల్ ప్రోగ్రాం అయిన అసంక్రమిత వ్యాధుల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ పవన్ కుమార్ ని షుగర్ బీపీ క్యాన్సర్ పాలియేటివ్ కేర్ ఎల్డర్లికేర్ కార్యక్రమాల గురించి కలెక్టర్ ఆరా తీశారు. ప్రస్తుతం జిల్లాలో 16 వేల మంది బీపీ మందులు వాడుతున్నట్టు 4000 మంది షుగర్ మాత్రలు వాడుతున్నట్లు ప్రోగ్రామ్ ఆఫీసర్ వివరించడం జరిగింది. ఇతర ప్రోగ్రామ్స్ అయినా మాత శిశు సంరక్షణ కార్యక్రమం,పిల్లల టీకా కార్యక్రమాలను కూడా సంబంధిత ప్రోగ్రాం ఆఫీసర్ లైన డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్లను కలెక్టర్ సమీక్షించడం జరిగింది. డి ఎం అండ్ హెచ్ ఓ అన్ని ప్రోగ్రామ్స్ పైన వివరంగా కలెక్టర్ కు తెలియపర్చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యాధి ఏ ప్రాంతంలో ఎక్కువగా నమోదవుతుంది దానికి గల కారణాలనువిశ్లేషించాల్సిందిగా రిపోర్ట్స్ సంబంధిత వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రతి మెడికల్ ఆఫీసర్ విధులకు సక్రమంగా హాజరవుతూ ప్రజలతో మంచిగా ప్రవర్తించాలని సూచించారు.ఈ సమావేశం లో డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్, డాక్టర్ భవ్యశ్రీ లు పాల్గొన్నారు.

# ఉద్యోగులు 130 కోట్ల విరాళం ఇవ్వడం హర్షనీయం

**- ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ పోలురాజు.**

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వచ్చిన వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన ప్రజలకు ఆపన్న హస్తం అందించడానికి తెలంగాణ ఉద్యోగఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ ,మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు నేతృత్వంలో ప్రభుత్వానికి సహకరించే విధంగా 130 కోట్ల విరాళాన్ని ప్రకటించడాన్ని స్వాగతిస్తూ,గత ప్రభుత్వానికి కొమ్ము కాసి, తొత్తుగా వ్యవహరించి నేడు ప్రజలందరినీ, ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లని తప్పుదోవ పట్టిస్తున్న లచ్చిరెడ్డి వైఖరి సరికాదని, లిపులిని చూసి నక్క వాత పెట్టుకున్న చందాన, హడావిడిగా సి.ఎస్ ని కలిసి 100 కోట్ల విరాళం తనే ఇప్పిచ్చినట్లుగా ప్రకటన చేయడ%శీ% కదుసోచనీయం. ఇలాంటి హేయమైన చర్యలను సహించేది లేదని ఘాటుగా ఖండించారు.గుర్తింపుపొందినఉద్యోగసంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్లసంఘాలుభాగస్వామిగా ఉన్నటువంటి జేఏసీ మారం జగదీశ్వర్ ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల శ్రేయస్సు కొరకు పోరాటం చేస్తున్నదని ఈరోజు



ఉద్యోగుల హక్కుల పట్ల పోరాటం చేస్తూనే మరి అవసరమైన సందర్భంలో ప్రభుత్వానికి సమాజానికి వీలైనంతరీతిలోసహకరిస్తున్నదని, ప్రభుత్వ గుర్తింపు లేని కొన్ని సంఘాలను కొందరి వ్యక్తులను తన వెంట పోగు చేసుకుని ఉద్యోగుల్లో ఉద్యోగ సంఘాల్లో గందరగోళం సృష్టిస్తున్న లచ్చి రెడ్డి పై ప్రభుత్వం తగు చర్యలు కూడా తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా తన వైఖరి మార్చుకోవాలని, లేకుంటే పర్యవసనాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు..ప్రజలు, ప్రభుత్వం ఇబ్బందులలో ఉన్నప్పుడు అండగా నిలవడము ప్రభుత్వ ఉద్యోగుల బాధ్యత అని, తాము ప్రభుత్వము చేపడుతున్న సహాయక చర్యలకుపూర్తిగాసహకరిస్తామని, సామాజిక సేవ చేయడములో ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లప్పుడూ ముందుటారని అన్నారు. రాష్ట్రములో రెండు జే ఏ సి లు ఉండడము సబబు కాదని అందరం కలిసి ఐక్యంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పాటుపడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, ఎస్టీయూ అధ్యక్షులు ఎస్. సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, సీపీఎసియు అధ్యక్షులు అన్నవరం రవికాంత్, పిఆర్టియు టీఎస్ అధ్యక్షులు శ్రీ కాసర్ల రమేష్ , ప్రధాన కార్యదర్శి వేం యాకూబ్ రెడ్డి, టిటియు అధ్యక్షులు శ్రీ మహమ్మద్ సర్వర్ అహ్మద్ , ప్రధాన కార్యదర్శి కోరగాట్ల రవీందర్, టిపిటీఎఫ్ అధ్యక్షులు హాట్కర్ సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు,తియేటియుఎఫ్ అధ్యక్షులు వాసుదేవా రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఏఎస్ రావు, , సేవాలాల్ సేన అధ్యక్షులు పోరిక సునీల్ నాయక్, ప్రధాన కార్యదర్శి కుమార్ పాడియా, విశ్రాంత ఉద్యోగుల అధ్యక్షులు పి. సారయ్య, ప్రధాన కార్యదర్శి బి రామ్మూర్తి పాల్గొనడం జరిగింది.

## పిల్లల పోషకాహార గురించి అవగాహన

ఏటూరునాగారం సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:లో ప్రైవేట్ హాస్పిటల్ / నర్సింగ్ హెరీమ్ వర ప్రసాద రావు వద్ద మరియు నేతాజీ నగర్ పాఠశాలలో పోషణ మాసం ను పురస్కరించుకొని మహిళకు పిల్లలకు పోషకారం గురించి అవగాహనాకల్పించడమైనది. ఎక్కువగా మహిళలు కిశోర బాలికలు రక్త హీనతకు గురి అవుతుంటారు, కావునహెమోగ్లోబిన్ రక్తాన్ని వృద్ధి చెందించుకునుటకు ఐరన్ ఫోలిక్ ఆసిడ్ ఎక్కువగా వున్నా రాగి జావా,బెల్లం, అటుకులు, చిరుధాన్యాలు, రోజు వారి ఆహారం లో డైట్ ప్లాన్ చేసుకోవాలని అలాగే ఆకుకూరలు, పండ్లను ఎక్కువగా భుజించాలని తెలిపారు.అంగన్వాడీ ల ద్వారా అందించే పాలు గుడ్లు ఒక పుట సంపూర్ణ భోజనం తో పాటుగా పోషకాహార విద్యను కూడా బాలికలకు గర్భిణీ లు వినియోగించుకోవాలని సూచించారు. 0-6 సంవత్సరాల పిల్లలు అంగన్వాడీ కేంద్రాల నుండి అందించే సేవలను పోషకాహారాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యం కలిగి జీవించేలా వారి వారి రోజు తీసుకునే ఆహార నియమాల పట్లసరైన జాగ్రత్తలు వహించాలని తద్వారా ఆనారోగ్య బారిన పడకుండా శక్తీ వంత మైన భావి తారలను చూడనని తెలిపినారు.ఈ కార్యక్రమం లో సీడీపీఓ ప్రేమలత, ఆసుపత్రి సిబ్బంది, లోకల్ కార్యదర్శి లోకల్ అంగన్వాడీ టీచర్లు మరియు పెద్ద ఎత్తున మహిళలు స్కూల్ పిల్లలు పాల్గొనడం జరిగినది.



## పోషణ మాసం కార్యక్రమ అవగాహన



ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్6 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: సెప్టెంబర్ మాసంలో నిర్వహించే పోషణ మాసం కార్యక్రమాలలో భాగంగా అక్రవారం రోజున ఐసిడిఎస్ ప్రాజెక్ట్, ములుగు పరిధిలోని ములుగు సెక్టార్ లోని ,ఎస్టీ కాలనిలో అంగన్వాడి కేంద్రంలో పోషకాహార అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారిని డిడబ్లుఓ.స్వర్ణలత లేనినా హాజరై గర్భిణీ, బాలింతల కు పోషకాహారం,రక్త హీనత పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా డిడబ్లుఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల మొత్తం పోషణ మాసం కార్యక్రమాలు జరుపుకుంటున్నామని అలాగే ఈ సంవత్సరంకార్యక్రమాలలో భాగంగా ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఉండే పిల్లల, మరియు గర్భిణీ, బాలింతల ఆరోగ్య, పెరుగుదల స్థాయిని అంచానా వెయ్యడానికి ప్రతి అంగన్వాడీ టీచర్ గ్రోత్ మానిటరింగ్ కార్యక్రమాలు మరియు తక్కువ బరువు, ఎత్తు ఉన్న పిల్లలని గుర్తించడం, సామజిక వేడుకలు, గృహ సందర్శనలు, ర్యాలీలు మొదలైన కార్యక్రమాలు చెయ్యాలని అలాగే ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ఉండే లబ్ధిదారులు ఈయొక్క అవగాహన కార్యక్రమాలకి హాజరు అవ్వాలని తెలుపడం జరిగింది. స్థానిక అంగన్వాడీ టీచర్లు కూరగాయలు, ఇతర ఆహార పదార్ధలతో ప్రదర్శన చెయ్యడం జరిగింది.ఈకార్యక్రమంలో ములుగుసీడీపీవోశిరీష ,సూపర్వైజర్ కావ్య ,అంగన్వాడీ టీచర్లు,గర్భిణీ, బాలింతలు పాల్గొన్నారు.

## చాక్ పీస్ లపై వినాయక దేవుళ్ళ చిత్రీకరణ




చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 6(నిజం న్యూస్ ) చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో పనిచేస్తున్న కాచవరపు సంధ్య అనే ఉపాధ్యాయురాలు చాకు పీసులపై వినాయక దేవుళ్ళ లను చిత్రీకరణ శుక్రవారం చేశారు.వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వాడ వాడన మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజించాలని తన మైక్రో ఆర్టిస్టుతో వినాయక దేవుని చిత్రంతో పాటు మట్టి విగ్రహాలను పూజించాలనీ. ఎకో ఫ్రెండ్లీ గణేష్. జై గణేష్ అంటూ నినాదాలు చాక్పీసులపై అద్భుతంగా చిత్రీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయురాలు సంధ్యను సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి. హెచ్ఎం అండెం కరుణాకర్ రెడ్డి ,ఉపాధ్యాయులు. ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ తన మైక్రో ఆర్ట్ తో అద్భుతమైన కలను ప్రదర్శించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు వివిధ కళా రంగం పై ఆసక్తిని పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మేడి రమేష్ గౌడ్. వల్ల వేణు , కృష్ణమోహా న్, వైనాలా రాజు, బద్రు, జున్నుతుల కవిత, బొజ్జ స్వప్న, కుండే రోజా రాణి, సృజన,పొగాకుల రోజా,, కేతిడీ గౌతమి, దొంతి స్రవంతి,రోజా. లక్క శ్రావణి. ప్రియాంక. తదితరులు పాల్గొన్నారు.

## లింగాపురం గ్రామం లో విత్ఐ వైసి ద్వారా సభ్యత్వ నమోదు



చెన్నరావుపేట రిపోర్టర్ సెప్టెంబర్ 6(నిజం న్యూస్ ) ఈరోజు చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామంలో విత్ ఐవైసీ ద్వారా సభ్యత్వ నమోదు %ద% యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లలో భాగంగా ఎలక్షన్ ప్రాసెస్ ను యూత్ కాంగ్రెస్ నాయకులకు వివరిస్తూ తెలంగాణ యువజన కాంగ్రెస్ అభ్యర్థిగా జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభ్యర్థిగా ఓరుగంటి మైపాల్ మరియు వరంగల్ జిల్లా యువజన కాంగ్రెస్ అభ్యర్థిగా కురివి పరమేష్ మరియు నర్సంపేట నియోజకవర్గ అభ్యర్థిగా తుమ్మలపెల్లి సందీప్ మరియు చెన్నారావుపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థిగా బండి హరీష్ లను గెలిపించాలని మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాపురం మాజీ సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు.. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఎలక్షన్ ఇంచార్జి పబ్బతి సతీష్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు మచ్చిక కుమారస్వామి,యువజన కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్,మాజీ సర్పంచ్ మందాటి కుమారస్వామి,పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ రాజబోయిన దూడయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పల్లాటి రమేష్,చిన్నగురిజాల మాజీ ఉప సర్పంచ్ రాగిరి కమలాకర్,డైరెక్టర్ రాగిరి కర్ణాకర్,కామగోని సారంగపాణి,వెంగళదాసు రామ్మూర్తి,మైదం నర్సయ్య,రామగిరి లక్ష్మణ్,ముదిగొండ చంద్రమౌళి,తలబోయిన రాజు,గొట్టే శివ,పల్లాటి లింగమూర్తి,పసునూటి పర్శరాములు,కడిదెల రాజు కుమార్,తౌరి చంద్రమౌళి, బొక్కల అనిల్,మైదం దయాకర్,వేములపల్లి మనోహర్,యాదనాల ఐలయ్య,సమ్మెట శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గణేష్ మండపాలను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే



రామగుండం సెప్టెంబర్ 6,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: గోదావరిఖని పట్టణంలోతేదీ 06/09/2024 శుక్రవారం రోజున 7వ డివిజన్ కార్పొరేటర్ వేగులపు రమాదేవి,గంగా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో.. రాజరాజేశ్వర వినాయక మండపం మరియు మణికంఠ వినాయక మండపంలోనూ ప్రారంభోత్సవా కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా విచ్చేసి,రిబ్బన్ కట్ చేసిన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్ ఎస్ రాజ్ ఠాకూర్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ పరివార్ ఆధ్వర్యంలో వరద ముంపు బాధితులకు నిత్యావసరాలు

### - కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు భూపాల్ నాయక్.కిసాన్ పరివార్ సీఈఓ వివేక్




మహబూబాబాద్ జిల్లా ప్రతిని ధి, సెప్టెంబర్ 6,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలో వరద భీభత్సవం బారిన పడి సర్వస్వం కోల్పోయిన కుంటుంబాలను ఆదుకొనేందుకు కిసాన్ పరివార్ అధినేత ననావత్ భూపాల్ నాయక్, కంపెనీ సీఈఓ వివేక్ పెద్ద ఎత్తున సహాయ కార్యక్రమాలు చేసేందుకు ముందుకు వచ్చారు.మహబూబాబాద్ జిల్లా పోలీస్ సూపరిండెంట్ శ్రీ రాంనాథ్ ఆర్ కేకన్ కోరిక మేరకు మహబూబాబాద్ జిల్లాలో ఆహార పదార్దాలు, నిత్యావసర వస్తువులు అందించనున్నారు. వరదల వల్ల సర్వస్వం కోల్పోయిన ములకలపల్లి, మోదుగుగడ్డ తండా, కుమ్మరి తండా, బాలిని ధర్మారం, సీతారాం తండా, మోదుల గూడెం, ఊళ్లేపల్లి, ఫకీరా తండా, ఆలేరు, మహబూబాబాద్, మోదుగు గడ్డ తండా, పురుషోత్తమయగూడెం, రాకాసి తండా, తదితర ప్రాంతాల్లో సుమారు 500 మందికి బియ్యంతోపాటు నిత్యవసర సరకులు అందించారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిత్యవసర సరకులతో వెళ్తు ఈ సందర్భంగా కిసాన్ పరివార్ సీఈఓ వివేక్ మాట్లాడుతూ, వ్యవసాయ రంగంలో ఎన్నో విధాలుగా శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ, వ్యవసాయ ఉత్పత్తులను అంతర్జాతీయంగా ఎగుమతులు చేస్తున్న కిసాన్ పరివార్ ప్రయివేట్ లిమిటెడ్ మహబూబాబాద్ జిల్లాలో వరద ముంపు బాధితులకు సహాయం చేస్తూన్నట్లు ఆయన తెలిపారు. పలువురు వ్యాపార, వాణిజ్య, స్వచ్ఛంద సంస్థలు, వ్యక్తులు తమకు తోచిన సహాయం అందించి వరద బాధితులను ఆదుకోవాలని కిసాన్ పరివార్ సీఈఓ వివేక్ కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా తమ కంపెనీ ఎప్పుడు సేవ కార్యక్రమాల్లో ముందు ఉంటుందని అన్నారు. మహబూబాబాద్ జిల్లాలో వరద భీభత్సవం మమ్మల్ని కలిచి వేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలకు ఏ కష్టం వచ్చిన ఎప్పుడు తమ కంపెనీ చైర్మన్ భూపాల్ నాయక్ ముందు ఉంటాడని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ డివై. గిరి, కిసాన్ పరివార్, భూపాల్ నాయక్ కురవి, మరిపెడ, నర్సింహాలపేట, దంతాలపల్లి, చిన్న గూడూరు, సీరోల్,డోర్నకల్ టీమ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జల్ సంచయ్ జల భగీదరి కార్యక్రమంను ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6, (నిజం న్యూస్). శుక్రవారం రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోడి "జల్ సంచయ్ జల భగీదరి" కార్యక్రమమును ఆన్లైన్ ద్వార ప్రారంభం చేశారు. "జల్ సంచయ్ జల భగీదరి" కార్యక్రమము గుజరాత్ ప్రభుత్వము జల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారముతో ప్రారంభించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా అధికారులతో అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో హాజరైనారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి మాట్లాడుతూ, ఈ కార్యక్రమములో భాగముగా "నీటి హార్వెస్టింగ్ నిర్మాణాలు నిర్మించడం జరుగుతుందని తద్వారా ఇవి వర్షపు నీటిని సంరక్షిస్తాయి దీర్ఘకాలిక నీటి స్థిరత్వాన్ని నిర్ధారిస్తాయని" తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమములో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసుధన్ రాజు, గ్రామిణాభివృద్ధి శాఖ , అడిషనల్ డి.ఆర్.డి.ఓ., శాంతకుమారి, డి.డి., భూగర్భ జల శాఖ వి సురేశ్, , పంచాయతి రాజ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## పురిటి నొప్పులు ఎక్కువవడంతో 108 అంబులెన్స్ లోనే ప్రసవం



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 6: జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండలం ముకునూరు గ్రామానికి చెందిన కుమురం రామలక్ష్మి కి పురిటి నొప్పులు రావడంతో సాయంత్రం 6:10 గంటల సమయంలో 108 కాల్ చేయగా ముకునూర్ గ్రామానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి సుధాకర్ పైలెట్ చంద్రయ్య లు.. రామలక్ష్మికి పురిటి నొప్పులు వస్తున్నాయని పరీక్షించి మహాదేవపూర్ హాస్పిటల్ కి తీసుకెళుతుండగా మార్గమధ్యలో లెంకలగడ్డ గ్రామానికి రాగానే రామలక్ష్మి కి పుట్టినప్పులు ఎక్కువ అయ్యాయి. వెంటనే అంబులెన్స్ ని పక్కకి ఆపి రామలక్ష్మి కి అంబులెన్స్ లోనే నార్మల్ డెలివరీ చేయగా పండంటి అమ్మాయి పుట్టింది. తల్లీ బిడ్డలు క్షేమంగా ఉన్నారు. కాగా వీరిని మహాదేవపూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పాప ప్రేగు మెడలో వేసుకొని పుట్టినట్లు, తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నట్లు, ఈఎంటి సుధాకర్ పైలెట్ చంద్రయ్య లు తెలిపారు. వీరిని హాస్పిటల్ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు అభినందించారు.

## సూధనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో మట్టి వినాయకుల(ఎకో ఫ్రెండ్లీ గణపతి) తయారీ



కురవి, నిజంచెపుతాం, సెప్టెంబర్, 06: వినాయక చవితిని పురస్కరించుకొని,శుక్రవారం కురవి మండలం సూధనపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు,ఉపాధ్యాయులు కలిసి మట్టి వినాయకులు(ఎకో ఫ్రెండ్లీ గణపతి) ను తయారు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు (తెలుగు ఉపాధ్యాయులు ) చిన్నం ప్రదీప్ కుమార్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారైన వినాయక విగ్రహాల వల్ల నీటి కాలుష్యం పెరిగిపోతుందని,కాబట్టి మట్టి వినాయకులను(ఎకో ఫ్రెండ్లీ గణపతి) తయారుచేసి,పూజించాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండీ.అంజద్ పాషా,జి. బాలరాజు,బి.సరోజ,వి.శుభ ,కే.సారంగం,ప్రగతి,మరియు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## పప్పు దినుసులతో గణేశుని రూపొందించిన చిన్నారి



నర్సంపేట టౌన్ రిపోర్టర్ సెప్టెంబర్ 6(నిజం న్యూస్ ) పచ్చదనాన్ని, పర్యావరణాన్ని పెంపొందించాలనే సందేశాన్ని ఇస్తూ పప్పు దినుసులతో వినాయకుడి చిత్రపటాన్ని రూపొందించాడు నాలుగో తరగతి చదువుతున్న చిన్నారి వివేక్. భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఈ పండుగలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణహితంగా ఉత్సవాన్ని నిర్వహించాలని రేపటి తరం పిల్లలకు స్వచ్ఛమైన ప్రకృతిని అందించాలని వివేక్ ఈ సందర్భంగా పెద్దలందరినీ కోరుతున్నాడు.

## మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన నేరస్తునికి 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.8,000 జరిమానా

రామగుండం సెప్టెంబర్ 6.నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా:గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు యొక్క వివరాలు.శీలారపు గట్టయ్య, తండ్రి పేరు,నర్సయ్య, వయస్సు,40 సంవత్సరాలు,కులం: గొల్ల, ఓ సీ సీ: డ్రైవర్. ఆర్/ఓ గోపాల్ నగర్,8 ఇంక్లైన్ కాలనీ,గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా.కేసు యొక్క వివరాలు2018 సంవత్సరంలో ఒక మైనర్ బాలికపై,8 ఇంక్లైన్,గోపాల్ నగర్ కి చెందిన శీలారపు గట్టయ్య అనే వ్యక్తి, అసభ్యకరంగా ప్రవర్తించినాడు.ఈ సంఘటనతో సదరు బాలిక తండ్రి ఫిర్యాధు మేరకు,అప్పటి గోదావరిఖని 2 టౌన్ సీఐ ఎన్. శ్రీనివాస్ ఎస్ సి (ఫోక్సో) నంబర్.127/18 యు/ఎస్ ఐపీసీ 354 (ఏ) సెక్షన్ 8 ఆఫ్ పోక్స్ ఓ ఆక్ట్ ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేసి,విచారణ చేసి నేరస్తుని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించి,ఛార్జ్ షీట్ గౌరవ కోర్ట్ లో దాఖలు చేయడం జరిగింది.డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి ( పోక్సో) కోర్ట్ పెద్దపల్లిలో కేసు విచారణ జరిగింది. గౌరవ డాక్టర్ డి. హేమంత్ కుమార్ జిల్లా జడ్జి (పోక్సో)పెద్దపల్లి ఇరువురి వాదనలు విని తదనంతరం,ఈ రోజున నేరస్తుడు నేరం చేసినట్లు రుజువైనందున 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.8000, జరిమానా విధించారు. నేరస్తునికి శిక్ష పడడానికి ప్రస్తుత సీఐ ఎన్ . ప్రసాదరావు అడ్డల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్:బి. రమేష్,సాక్షులను కోర్టు నందు ప్రవేశపెట్టి తన వాదనలు వినిపించి నేరాన్ని రుజువు చేయడంలో కీలకపాత్ర పోషించారు.సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన కోర్ట్ డ్యూటీ ఆఫీసర్ డి.నరేందర్ పీసీ -3465,గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్,సీ డీ ఓ సెషన్స్ కోర్ట్,లైసన్ ఆఫీసర్:పి.కోటేశ్వరరావు హెచ్ సి -2465,పోలీస్ అధికారులను రామగుండం కమిషనర్.ఎం.శ్రీనివాసులు ఐపీఎస్,(ఐజి) ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు.

## ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ



రామగుండం సెప్టెంబర్ 6,నిజం న్యూస్. స్థానిక రామగుండం కార్పోరేషన్ 46వ డివిజన్ కాకతీయ నగర్,నర్స్ క్వాటర్స్ నందు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మొలుగూరి మహేష్ ఆధ్వర్యంలో డివిజన్ మహిళలకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది.ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగగా..ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు మట్టి వినాయకులను తన చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ..పీఓపీ వినాయక విగ్రహాల వలన జలకాలుష్యం పెరిగి,జల చరాలు చనిపోతున్నాయని, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, పూర్వకాలంలో ప్రజలు మట్టి వినాయకులను పూజించి చెరువులు, కుంటలు,నదులను కాలుష్యం బారిన పడకుండా కాపాడుకున్నారని, ప్రస్తుతం ప్రజలందరూ మట్టి వినాయకులనే పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర,జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు,నాగుల శివకుమార్,కుమ్మరి నాగార్జున, సుందిళ్ల సూర్య, పొడిషెట్టి మణిదీప్, అరక సాయి,లలిత్ మొగిలి,గాజుల సతీష్, స్థానికులు జేమ్స్ రెడ్డి, రత్న మధు,అబ్బోజు శ్రీదేవి, పెద్ది స్వప్న,ఎలుకలపెల్లి విజయ,మొగిలి లలిత,ఆడెపు కుమారి,ములుకుంట్ల విజయ లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నష్టపోయిన పంట పొలాలను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు



గూడూరు ప్రతినిధి సెప్టెంబర్ 06 (నిజం చెబుతాం ) గూడూరు మండల కేంద్రంలో భారీ వర్షాలకు గూడూరు పాకాల వాగు ఒడ్డున ఉన్న రైతుల పొలాలు పూర్తిగా వరద ఉధృతికి కొట్టుకపోవడం జరిగింది రైతులు తీవ్రంగా నష్టపోవడం ఈరోజు కస్రబోయిన వీరమల్లు పొలం దగ్గరికి గూడూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అబ్దుల్ మల్లిక్ ని తీసుకువెళ్లి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున అందే సాయం అందించాలని కోరడం జరిగింది ఏవో కూడా స్పందించి తప్పకుండా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున వచ్చే సాయం అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చంటి స్వామి, గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు రాస మల్ల యాకయ్య, ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు నాగరాజు, సూర మల్లయ్య, శివరాత్రి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి షాజహాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ అందరి బాధ్యత



### - అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6, (నిజం న్యూస్) అదనపు కలెక్టర్ ఛాంబర్ లో వినాయక చవితి పండగ పురస్కరించుకుని ప్రజలకు మట్టి ప్రతిమలను వినియోగించి కాలుష్య నియంత్రణకు సహకరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ లెనిన్ వాచల్ టుప్పో అన్నారు.తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం కార్యక్రమం పై పోస్టర్ ఆవిష్కరణ చేశారు, వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు రసాయనాల ఉన్న ప్రతిమలతో జల వనరులు జీవరాశులు కాలుష్యానికి గురై కలుషితం అవుతాయని అన్నారు,కాలుష్య నియంత్రణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో టి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూధన రాజు , కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఇంజనీర్ సుభాష్, మున్సిపల్ కమిషనర్లు నరేష్ రెడ్డి శాంత కుమార్, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జిట్ట బాలకృష్ణ రెడ్డి అకాల మృతికి సంతాపం వ్యక్తం చేసిన వీరబోయిన రజిత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6,( నిజం న్యూస్)జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మృతి పట్ల వీరబోయిన రజిత తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలి దశ ఉద్యమంలో జిట్టా కీలకంగా పని చేశారని తన సంతాప సందేశంలో వీరబోయిన రజిత పేర్కొన్నారు.. మంచి భవిష్యత్తు ఉన్న నాయకులు బాలకృష్ణారెడ్డి అకాల మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు అని వీరబోయిన రజిత నివాళు లర్పించారు.. ఆయన కుటుంబ సభ్యులు , బంధుమిత్రులకు వీరబోయిన రజిత ప్రగాఢ సానుభూతి తెలిపారు,జిట్టా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు,

## చిలకేశ్వర ఆలయంలో మరికొన్ని పిల్లర్లకు భూమి పూజ జరిపిన ఆలయ కమిటీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6,( నిజం న్యూస్) చిల్కానగర్ శివాలయం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయంలో ఆలయ పున్నరునిర్మాణములో భాగంగా మొదటి రోజు పూజా కార్యక్రమానికి కొనసాగింపుగా శుక్రవారం మరికొన్ని పిల్లర్ లకు భూమిపూజ, యంత్రపూజ పంచలోహ నవరత్న పూజ నిర్వహించడం జరిగింది, పూజలో దాతలతో ఆలయ కమిటీ సభ్యులు పూజ చేయించడం జరిగింది. పూజలో దాతలు ఆలయకమిటీ సభ్యులు గోనె అంజయ్య ముదిరాజ్ ఆండాలు దంపతులు కొనాని రాంరెడ్డి పుష్ప దంపతులు పాల్వంచ విట్టల్ పద్మ దంపతులు కదాండి శ్రీనివాస్ రెడ్డి దంపతులు పూజలో పాల్గొన్నారు ఆలయ ప్రధాన అర్చకులు పూజరి ఉదయ్ కుమార్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్ కమిటీ సభ్యులు దేవసాని బాలచందర్, అడెపు అంజయ్య, సంఘీ స్వామి యాదవ్, షామీర్పేట చంద్రయ్య, కొనాని మహేందర్, కావలి నర్సింహ్మా , గుర్రాల మల్లేష్ , కృష్ణ ముదిరాజ్, మడిపడిగే శ్రీనివాస్, దత్త సాయి, పెరుమాళ్ శివ కుమార్, తమ్మల పరమేష్, గ్రామ పెద్దలు భక్తులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 6( నిజం న్యూస్) ఉప్పల్ హెచ్ఎండిఏ (బగాయత్)అవుట్ నందు స్వయంభు బొప్పన చెరువు కట్ట మైసమ్మ ఆలయంలో శు క్రవారం ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మట్టి వినాయకుల ప్రతిమలను పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బొప్పన్ చెరువు కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు వినోద్ రెడ్డి, కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్, ఆలయ పురోహితులు సుమన్ శర్మ, ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్, నూతన అధ్యక్షులు జెట్ట కిషోర్, మాజీ అధ్యక్షులు బాషపల్లి నిరంజన్ చారి, ఏమండ్ల రాంరెడ్డి, సుక్క కిరణ్ అమ్మవారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమానికై మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ కాళీమాతకు ప్రత్యేక పూజలు



దేవరకద్ర/కొత్తకోట సెప్టెంబర్ 6 (నిజం న్యూస్)బీ మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ దంపతులు శ్రీశ్రీశ్రీ కాళికాదేవి పండుగను పురస్కరించుకొని గ్రామంలోని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారి ఆభరణాలు ఎంపీపీ ప్రజల సమక్షంలో ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లి పూజలు నిర్వహించి అలంకరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలతో పాటు నియోజకవర్గంలోని ప్రజలు రైతులు ధన ధాన్యాలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలనీ.. భగవంతుని మనస్ఫూర్తిగా కోరినట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తులు అమ్మవారికి ధూపదీప నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వేముల నర్వ గ్రామంలో పోషకాహార వారోత్సవాలు



కేశంపేట సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం)కేశంపేట మండల పరిధిలో వేముల నర్వ అంగన్వాడీ 1 సెంటర్ పోషకాహార వారోత్సవాలు వేములనర్వ లోని అంగన్వాడీ లో పోషణ సంబరాలను జరుపుకున్నారు. అంగన్వాడీ టీచర్ మాట్లాడుతూ పోషకాహార లేమితో ఎవరు బాధపడవద్దని, సరైన పోషకాలను తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులు, బాలింతలు,అంగన్వాడీ టీచర్ భారతమ్మ,సహాయకురాలు శ్రీలత,పంచాయితీ సెక్రటరీ లక్ష్మి ప్రసన్న, ఏ ఎన్ ఎం గున్నమ్మ, ఆశ వర్కర్ లు సంతోష,అనురాధ పాల్గొన్నారు.

## నియోజకవర్గాన్ని మహానగరంగా తీర్చిదిద్దుతాం

### - మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి.



మహేశ్వరం, సెప్టెంబర్ 6 నిజం, న్యూస్ ప్రతినిధి:మహేశ్వరం నియోజకవర్గాన్ని మహానగరంగా తీర్చిదిద్దుతామని నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం కందుకూరును మున్సిపాలిటీగా మార్చాలని కోరుతూ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డిని కందుకూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు తుక్కుగూడ లోని కేఎల్ఆర్ పార్టీ కార్యాలయంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కందుకూరుకు మెట్రో రాకతో ఫోర్త్ సిటీ మహానగరం గా మారనుందని ఆయన తెలిపారు. ఫార్మాసిటీ ఫోర్త్ సిటీ తో రోజురోజుకు జనాభా పెరగడం తో మరింత అభివృద్ధి కానుందని ఆయన అన్నారు. కందుకూరు మండల ప్రజల అభీష్టం మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మహానగరంగా మార్చుదామని సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కప్పా టి పాండురంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, మదన్ పాల్ రెడ్డి, ఎగ్గిడి కృష్ణ, మహేందర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు దిక్సూచి చంద్ర కిరణ్...

### - గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జివి సూర్య కిరణ్.



మహేశ్వరం, సెప్టెంబర్ 6 నిజం, న్యూస్ ప్రతినిధి:పేదలకు జీ.వి చంద్ర కిరణ్ ఒక దిక్సూచిగా నిలిచారని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీ.వీ సూర్యకిరణ్ అన్నారు. శుక్రవారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, గద్దర్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీ ఎల్ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన 46వ జయంతి కార్యక్రమంలో ఆయన సతీమణి సరిత తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం ఒక డాక్టర్ గా ఉన్నత చదువులు చదివి పేదలకు ఉచితంగా సేవలందించాలనే లక్ష్యంతో చంద్ర కిరణ్ ఎన్నో త్యాగాలు చేశారని ఆయన గుర్తు చేశారు. ఆయన అడుగుజాడలో నడిచి ఆయన ఆశయ సాధనం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఆయన చేసిన సేవలు నే టికి గుర్తుకు వస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న గంపల రాజయ్య, శివ శంకర్, దప్పు ఆనంద్, బాల్ రాజ్, సురేష్, రామకృష్ణ, రామచంద్ర, నరసింహ, ఐలయ్య, ఎల్లమ్మ, సాయి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఊపిరి ఉన్నంతవరకు నియోజకవర్గం అభివృద్దే నా ధ్యేయం..

### - కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపక్షాలపై దాడులు పెరిగాయి.
### - మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.




మహేశ్వరం, సెప్టెంబర్ 6 నిజం, న్యూస్ ప్రతినిధి:కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపక్షాలపై దాడులు పెరిగాయని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి అన్నారు. శుక్రవారం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 23 మంది కి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్ తో కలిసి ఆమె పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. నాకు కొన ఊపిరి ఉన్నంతవరకు నియోజకవర్గం అభివృద్ధి కోసం శాయ శక్తుల కృషి చేస్తానని ఆమె తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం లో కొంతమంది నాయకులు ఓర్వలేకనే అభివృద్ధికి అడ్డుపడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపామని ఆమె తెలిపారు. నియోజకవర్గ ప్రజల కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమని ఆమె పేర్కొన్నారు. ఖమ్మంలో వరద బాధితులను ఆదుకోవడానికి పోతే కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులకు పాల్పడ్డారని ఆమె ఆరోపించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయేది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## పంటల రక్షణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

### - మండల వ్యవసాయాధికారి శంకర్ లాల్
### - వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన



చేవెళ్ల, సెప్టెంబర్ 06 (నిజం న్యూస్) :గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి, మొక్కజొన్న, కూరగాయల పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని, పంటల రక్షణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారి శంకర్ లాల్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దేవుని ఎర్రవల్లి, కమ్మెట గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పత్తి, మొక్కజొన్న, తదితర కూరగాయల పంటలను ఉద్యానవన అధికారిణి కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి రమేష్ లతో కలిసి ఆయన పరిశీలించారు. మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి పంట, కూరగాయల పంటలు నీట మునిగినట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా రైతులు పొలాల్లో ఉన్న వర్షపు నీటిని వెంటనే బయటికి తీసివేసుకోవాలన్నారు. అలాగే వర్షాలకు దెబ్బతిన్న పత్తిపంటలకు యూరియా, పొటాష్ వంటి ఎరువులు వేసుకోవాలని సూచించారు. నీట మునిగిన పంటలు త్వరగా కోలుకోవడానికి 19-19-19 లేదా, 13-0-45, 10 గ్రాముల యూరియా లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలన్నారు. నేలద్వారా వ్యాప్తి చెందే ఎండు తెగులు నివారించుటకు 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్, ఆల్టర్నేరియా, ఆకుమచ్చ తెగులు నివారణకు 2.5 గ్రాముల కార్బండిజిమ్, మ్యాంకేబేజ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి వారం వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పంటల పరిశీలన కార్యక్రమంలో ఆ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇల్లు





మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 06 (నిజం చెపుతాం) చెన్నూర్ చెన్నూర్ పురపాలక పట్టణంలో గత వారం రోజుల క్రితం నుండి ఎడతెరిపి లేకుండా కుర్షిన భారీ వర్షాలకు చెన్నూర్ పురపాలక పట్టణంలోని 3 మూడో వార్డులో కుమ్మరి బొగుడ వీధిలో సర్వర్ ఉన్నిసా బేగం కు చెందిన ఇంటి నెంబర్ 27-125 ఇల్లు కూలిపోయి నిర్వసులైనారు కూలిపోయిన ఇంటిని నిర్మించుకునే స్తోమత లేదు కావున కూలిపోయిన ఇంటి వలన నాల్గు లక్షల రూపాయల నష్టం వాటిలింది. ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పిస్తూ కూలి పోయిన ఇంటి స్థానంలో ఇల్లు నిర్మించుటకు ప్రభుత్వం రాబోయే రోజులలో మాకు గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని బాధ్యురాలు ప్రభుత్వానికి వేడుకుంది.

## ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు మేలు

### - మాజీ వైస్ ఎంపీపీ కర్నే శివప్రసాద్



చేవెళ్ల, సెప్టెంబర్ 06 (నిజం న్యూస్) :ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయోగపడుతాయని మాజీ వైస్ ఎంపీపీ కర్నే శివప్రసాద్ అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని పట్నం మహేందర్ రెడ్డి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ళ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన హాజరై మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని అన్నారు. ఉచిత వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఊరెళ్ళ మాజీ సర్పంచ్ మహమ్మద్ జహంగీర్, మాజీ ఉప సర్పంచ్ విఠలయ్య, గ్రామ మాజీ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మట్టి వినాయక ప్రతిమల పంపిణీ...



గండిపేట్, సెప్టెంబర్ 6 (నిజం చెపుతాం): వినాయక చవితి సందర్భంగా బిజెపి యువమోర్చా నగర కార్యదర్శి దేవర వంశీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ డివిజన్ శారదానగర్ వద్ద మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాధా కిషన్ యాదవ్, నామ యాదగిరి, సందేశ్ యాదవ్, సుధాకర్, ప్రభు పూజారి, ముఖేష్, అనిల్, శివరాజ్, విజయేందర్, యాదగిరి, బబ్లు తోపాటు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులకు జిల్లా పోలీస్ ల అనుమతి..తప్పనిసరి

### - సర్కిల్ ఇన్స్పెక్టర్.. ఏ. రాజువర్మ




చర్ల సెప్టెంబర్ 6 (నిజం న్యూస్ ) మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించనున్న వినాయక చవితి నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో నవరాత్రులు నిర్వహించే ఉత్సవ కమిటీ నిర్వాహకులు తప్పనిసరిగా జిల్లా పోలీసుల అనుమతి తీసుకోవాలి. ఈ క్రింద ఇచ్చిన లింకు ద్వారా ఆన్లైన్ లో దరఖాస్తు చేయాలని తెలిపారు స్థానిక పోలీస్ స్టేషన్ లో అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు పోలీసుల అనుమతి లేకుండా నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడానికి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## మట్టి విగ్రహాలను వాడండి పర్యావరణాన్ని పరిరక్షించండి




భద్రాచలం సెప్టెంబర్ 6 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం పాలవంచ పట్టణంలోజిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచ లో ఎన్ఎస్ఎస్ మరియు ఈ.ని.ఓ.ని.ఎల్.యు డి.ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం రక్షిస్తే మనల్ని పర్యావరణం రక్షిస్తుందని కాబట్టి అందరూ వినాయక చవితినాడు మట్టితో తయారు చేసినటువంటి విగ్రహాలనే వాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారుచేసిన విగ్రహాలను వాడడం వలన ప్రకృతి దెబ్బతింటుందని దీనివలన అసాధారణ వర్షాలు ప్రకృతి వైపరీత్యాలు కలుగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు డి రమేష్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి డాక్టర్ టీ.అరుణకుమారి సీనియర్ అధ్యయపకులు ఏ వెంకటేశ్వర్లు పారిల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ స్వరూపారాణి పి. శ్రీనివాసరావు శ్రీదేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పులుసు బొంత ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించిన.. జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్



కరకగూడెం, సెప్టెంబర్ 6 (నిజం న్యూస్): పులుసు బొంత ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతాన్ని జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్ పరిశీలించారు. వివరాల్లోకెళ్తే కరకగూడెం మండలం చొప్పాల గ్రామపంచాయతీ పరిధిలోని నరసాపురం పాడు వద్ద నిర్మించనున్న పులుసుబొంత ప్రాజెక్టును భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫారెస్ట్ అధికారి కృష్ణ గౌడ్ ఎఫ్డిఓ తో కలిసి నిర్మాణ ప్రాంతాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. నీటిపారుదల శాఖ అధికారులను ప్రాజెక్టు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు నిర్మాణంలో ఫారెస్ట్ భూమి తీసుకుంటే దాని స్థానంలో మరొక భూమి మనకు అప్పగిస్తారని ప్రాజెక్టు నిర్మాణానికి ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ గోవిందు, ఏఈ సక్రు, వర్క్ ఇన్స్పెక్టర్ సింగరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలను వాడండి పర్యావరణాన్ని పరిరక్షించండి




భద్రాచలం సెప్టెంబర్ 6 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం పాలవంచ పట్టణంలోజిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) పాల్వంచ లో ఎన్ఎస్ఎస్ మరియు ఈ.సి.ఓ.సి.ఎల్.యుు డి.ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాలలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం రక్షిస్తే మనల్ని పర్యావరణం రక్షిస్తుందని కాబట్టి అందరూ వినాయక చవితినాడు మట్టితో తయారు చేసినటువంటి విగ్రహాలనే వాడాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్తో తయారుచేసిన విగ్రహాలను వాడడం వలన ప్రకృతి దెబ్బతింటుందని దీనివలన అసాధారణ వర్షాలు ప్రకృతి వైపరీత్యాలు కలుగుతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వేముల కామేశ్వరరావు డి రమేష్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి డాక్టర్ టీ.అరుణకుమారి సీనియర్ అధ్యయపకులు ఏ వెంకటేశ్వర్లు పారిల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ స్వరూపారాణి పి. శ్రీనివాసరావు శ్రీదేవి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు అకాల మరణం చెందగా విరాళం అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు




భద్రాచలం సెప్టెంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులైన పూసం అర్జున్ రావు అనే మన ఎలక్ట్రికల్ యూనియన్ సభ్యులు అకాల మరణం పొందగా మన యూనియన్ సభ్యుల నుంచి తోచినంత విరాళంగా 10,850రూ,,ల అక్షరాల పదివేల ఎనిమిది వందల యాభై రూపాయలను భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అర్జున్ భార్య వసుంధర అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రైవేట్ ఎలక్ట్రికల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చుక్క సుధాకర్, నాయకులు చీపుర్ల శ్రీనివాస్, ఎస్కే రహీం, పుల్లారావు, ఎం నాగేంద్ర, బి జగన్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# స్పందించారు...చక్కబెట్టారు


అధికారులకు బాధ్యత ఉండక్కర్లా?
- మురుగునీరు...తొలగించేదెవరు?
- ప్రజల ఆరోగ్యంపై అశ్రద్ధ ఎందుకు?
- నీటి నిల్వల సమస్యను పరిష్కరించాలని

- నిజం కథనంతో కదిలిన అధికారులు
- తొలగించిన మురుగు నీరు
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు




ఇటీవల నిజం దినపత్రికలో వెలువడిన అధికారులకు బాధ్యత ఉండక్కర్లా అనేక కథనంపై అధికారులు స్పందించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గొమ్ముగుడెం గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టారు... గ్రామాల్లో నిలిచిపోయిన నీటి నిల్వలను తొలగించారు.అనంతరం రోడ్ల వెంట ఉన్న పిచ్చిమొక్కలను



తొలగించారు.గత కొంతకాలంగా అపరిశుభ్రతతో బాధపడుతున్న ప్రజలు అధికారులు స్పందించి ఎక్కడిక్కడ పరిశుభ్రత పనులు చేపట్టడంతో హర్షం వ్యక్తంచేస్తున్నారు.ప్రజల సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన సీనియర్ జర్నలిస్టు నిజం విలేకరి కోడిరెక్కల వెంకటేశ్వరరావు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు....

## వరద బాధితులను ఆదుకోవాలి

- కాకరవాయి కోళ్ల పామ్ 15 లక్షల నష్టం
- తహసిల్దార్ రామకృష్ణ కి వినతిపత్రం
- న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, మండల నాయకులు గొర్రెపాటి రమేష్



( నిజం చెబుతాం న్యూస్ ) సెప్టెంబర్ 6 తిరుమలాయపాలెం,, ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం రాకాసి తండా గ్రామాన్ని ప్రదేశాన్ని మార్చి కొత్త ప్రదేశంలో మెట్ట ప్రాంతం పైన ఇండ్లు నిర్మాణాన్ని చేపట్టాలి సీతారామ ప్రాజెక్టు ఉన్నంతకాలం ఇక్కడ జీవించలేము అంటున్న గ్రామస్తులు భయంతో బిక్కుబిక్కుమంటున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ అన్నారు తిరుమలాయపాలెంమండలంలో వరదకు తెగిపోయిన హదారులను వరదలు సంభవించి ఆరు రోజులు అవుతున్న కూడా ఇంతవరకు మరమ్మత్తులు చేపట్టలేదని తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని వారు అన్నారు పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నష్టపరిహారం అందించాలి వరదలకు మేటబెట్టిన పంటలను ప్రభుత్వమే నేరుగా మేటను తొలగించాలి అని తిరుమలాయపాలెం మండలం రఘునాధపాలెం గ్రామంలో చనిపోయిన సాయి చందు కు ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.. కాకరవాయి గ్రామంలో కొత్తపల్లి సురేష్ కొత్తపల్లి కృష్ణ బ్యాంకులో బంగారం పెట్టి ఐదు లక్షలు తీసుకొచ్చిన ఫలితాలు లేకుండా పోయింది, వీరిద్దరి మధ్యలో సుమారు పది వేల పిల్లలు కోళ్ల ఫామ్ లో చనిపోయినా కోడి పిల్లలకు నష్టపరిహారం చెల్లించాలని అదేవిధంగా గ్రామాలలో ప్రతి చెరువుకుఅలుగులపై బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి తదితర డిమాండ్స్ తో కూడుకున్న వినతి పత్రాన్ని తిరుమలాయపాలెం తాసిల్దార్ రామకృష్ణ కి ఇవ్వటం జరిగిందికార్యక్రమంలో పాల్గొన్న ( సిపిఐ ఎంఎల్ ) న్యూడెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ డివిజన్ నాయకులు గొర్రెపాటి వీరస్వామి, డి శంకర్,కుసుమ, లక్ష్మీ పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మస్తాన్,గాంధీ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## ఘణంగా జర్నలిస్ట్ డే వేడుకలు



చర్ల, సెప్టెంబర్ 6( నిజం న్యూస్) జర్నలిస్ట్ డే వేడుకలు సీనియర్స్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో శుక్రవారం ఘణంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అద్యక్షులు జవ్వాది మురళీకృష్ణ కేక్ ను కట్ చేసి సీనియర్ జర్నలిస్ట్ దొడ్డా ప్రభుదాస్ కు తినిపించారు. ఈ సందర్భంగా అద్యక్షుడు మురళీకృష్ణ, గౌరవ అద్యక్షుడు దొడ్డా ప్రభుదాస్ మాట్లాడారు. ప్రెస్ క్లబ్ సభ్యులు ఐఖ్యమత్యంతో ముందుకు సాగాలన్నారు. ప్రజలకు ఉపయోగపడే వార్తా కథనాలను రాసి వారికి మేలు జరిగేలా చూడాలన్నారు. రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ సమస్యల పరిష్కారంగా చొరవ చూపాలని విజ్ఞప్తి చేసారు. అర్హులయిన జర్నలిస్ట్ లందరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులు. ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ లు దొడ్డి హరినాగవర్మ, కోడిరెక్కల వెంకటేశ్వర్లు, సుతార్ రుషికుమార్, బొబ్బిలిపాటి కిరణ్, బండారు భరణి, లక్ష్మన్ కుమార్, వినోద్ కుమార్, నాంపల్లిసాగర్, బొల్లె సందీప్, రాజేష్, అలవాల సతీష్, గూబ సురేష్, ఎన్నమూరి సునీల్, కనితిభాను ప్రకాష్ పాల్గొన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాల ప్రవేశ దరఖాస్తుల ఆహ్వానం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 6(నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేటలో ఏర్పాటు చేసిన ఎం.జె.పి.టి.బి.సి.డబ్ల్యూ.ఆర్.డి.సి బాలుర గురుకుల డిగ్రీ కళాశాలలో సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆ సీట్లకు ఇంటర్మీడియట్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ నెల 9వ తేదీ వరకు ఎల్లారెడ్డిపేట డిగ్రీ కళాశాల నందు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల స్పెషల్ ఆఫీసర్ కె. వీర ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కళాశాలలో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు ఉచిత వసతి, పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు, యూనిఫాం మొదలైన సదుపాయాలతో మెరుగైన విద్య అందిస్తానని పేర్కొన్నారు. డిగ్రీ నందు %B.Sc (B.Z.C), B.Sc (B.Z.G), B.Sc (MPC), B.Sc (M.P.G), B.Sc (M.St.Cs), B.Com(CA),B.Com (BA%) eT]jáTT %BA ( E.PS.PA%). కోర్సులలో కొన్ని సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఈ ఖాళీలకు ఈనెల తొమ్మిదవ తేదీ లోపు ఎల్లారెడ్డిపేటలోని డిగ్రీ కళాశాల యందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు వివరాలకు 76800 51752, 70131 47565 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

## బంగారు పతకం సాధించిన మోడెంవంశీ



- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్

భద్రాచలం సెప్టెంబర్ 6 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ కు చెందిన మోడెం వంశీ అనే నిరుపేద గిరిజన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఆగస్టు 28 నుంచి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో, 9 దేశాలతో తలపడి ఇండియాకి బంగారు పతకం సాధించడం జరిగింది. అక్టోబర్ 4వ తారీఖు నుండి 13వ తారీకు వరకు సౌత్ ఆఫ్రికాలో జరిగే కామన్వెల్త్ గేమ్స్ లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది. ఈ బంగారు పతకం సాధించిన మోడెం వంశీని, మరియు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ పరంధామ రెడ్డి, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ మరియు కోచ్ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జీవన్ హాస్పిటల్ కోశాధికారి మహంతి వెంకటకృష్ణ జి నేషనల్ పవర్ లిఫ్టర్ రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు వి మల్లేష్, కాశీ హుస్సేన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# సిరిసిల్ల పవర్లూమ్ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి స్పందించాలి

- ఉపాధి , సబ్సిడీ మరియు ఇతర సమస్యలను పరిష్కరించి వెంటనే కార్మికులకు ఉపాధి కల్పించాలి
- పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ






సిరిసిల్ల, సెప్టెంబర్ 6(నిజం చెపుతాం)సిరిసిల్ల పట్టణంలోని బి.వై. నగర్ లోగల కామ్రేడ్ అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ సిఐటియు జిల్లా కార్యాలయంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గురువారం రోజున నిర్వహించారు.ఈ సమావేశంలో కార్మికుల ఉపాధి అదేవిధంగా 2023 బతుకమ్మ చీరల 10 శాతం యారన్ సబ్సిడీ మరియు వర్కర్ టూ ఓనర్ పథకం తదితర అంశాలపై చర్చించి తొందరలోనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలిసి సమస్యలపై కార్మికుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందించాలని నిర్ణయించారు. ఈ సమావేశం అనంతరం హాజరైన కార్మికులతో సంతకాలు కూడా చేయించారు సమావేశం అనంతరం సీఐటీయూ - పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్, జిల్లా అధ్యక్షులు కోడం రమణ లు మాట్లాడుతూ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమంలో గత 9 నెలలుగా నెలకొన్న సంక్షోభం వలన వస్త్ర పరిశ్రమపై ఆధారపడి పనిచేస్తున్న పవర్ లూమ్ మరియు అనుబంధ రంగాల కార్మికులందరూ సరియైన ఉపాధి లేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈమధ్య కాలంలోనే దాదాపు 12 మంది ఆత్మహత్య చేసుకొని చనిపోయారని సంక్షోభాన్ని నివారించి సమస్యలను పరిష్కరించి ఉపాధి కల్పించాలని అనేక ఆందోళన పోరాటాలు చేసిన ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారుపవర్లూమ్ కార్మికులకు సంబంధించిన 2022 సంవత్సరంలో యారన్ సబ్సిడీ డబ్బులను మీటర్కు 0 - 37 పైసల చెప్పిన తగ్గించి ఇవ్వడం జరిగిందని దీని దీని వలన ఒక్కో కార్మికుడు వేలాది రూపాయలు నష్టపోయారని ప్రస్తుతం 2023 సంవత్సరం శాతం యారన్ సబ్సిడీ డబ్బులను తగ్గించకుండా మీటర్ కు 1-42 పైసల చొప్పున తొందరగా అందించాలని 2022 సంవత్సరం తగ్గించిన సబ్సిడీ డబ్బులను కూడా వెంటనే కార్మికుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారుకార్మికులకు శాశ్వత ఉపాధి కల్పించాలని అనేక ఆందోళన పోరాటాలు చేసిన ఫలితంగా గత ప్రభుత్వం వర్కర్ టూ ఓనర్ పథకాన్ని ప్రకటించి పెద్దూరు శివారులో గ్రూప్ వర్క్ షెడ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేయడం జరిగిందని ఈ పథకం అమలు చేస్తే ప్రత్యక్షంగా 1104 మంది కార్మికులకు పరోక్షంగా మరొక 1000 మంది కార్మికులకు శాశ్వత ఉపాధి దొరుకుతుంది కాబట్టి ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే వర్కర్ టూ ఓనర్ పథకాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారుపై సమస్యలను పరిష్కరించి కార్మికులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని తొందర్లోనే సిఐటియు పవర్లుమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి కార్మికుల సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని అందించడం జరుగుతుందన్నారు.కార్మికులందరూ సోమవారం రోజు నుండి బి.వై. నగర్ లోని సిఐటియు కార్యాలయానికి వచ్చి వినతి పత్రంపై సంతకాలు చేయాలని కోరారుఈ కార్యక్రమంలో బెజుగం సురేష్ , స్వర్గం శేఖర్ , వేముల శ్రీధర్ , మిట్టపెల్లి రమేష్ , గణేష్ , శ్రీనివాస్ , సదానందం , రమేష్ , స్వామి , రాజేశం , నారాయణ తదితరులు పాల్గొన్నారు

## మట్టి వినాయకులను పూజించాలని విద్యార్థులు ఉపాధ్యాయులు ర్యాలీ




ఇల్లంతకుంట సెప్టెంబర్ 6(నిజం చెపుతాం) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కందికట్కూర్ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పూజించాలని పర్యావరణాన్ని కాపాడాలంటూ విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వలన నీటి కాలుష్యము నీలకలుష్యం జరుగుతుందని నీటిలో నివసించే జలచరాలకు అపాయం జరుగుతుందని విద్యార్థులకు తెలియజేస్తూ అదేవిధంగా గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఇదే కాకుండా కృతిమ రంగుల నిషేధించాలని సహజ రంగులను వాడాలని విద్యార్థులు నినదించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు: గాలిపేల్లి కుమార్



కరీంనగర్ సెప్టెంబర్ 6(నిజచేపుతాం) కరీంనగర్ జిల్లా ప్రజలకు ప్రముఖ సమాజ సేవకులు గాలిపేల్లి కుమార్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ.సకల శాస్త్రాలకు అధివతిగా,బుద్ధికి,జ్ఞానానికి ఆరాధ్యుడిగా ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా భక్తిశ్రద్ధలతో హిందువులు ఆరాధ్యదైవంగా ఆంాది, నా్ంని అన్నారు.శాంతియుతంగా గణపతి నవరాత్రి ఉత్సవాలను జిల్లా ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలని అయన ఆకాంక్షించారు.గణనాథుని ఆశీస్సులు కలకాలం అందరిపై ఉండాలని అందరికీ మంచి ప్రసాదించాలని కోరారు.తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ట్రాఫిక్ సంబంధించి ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు.నిమజ్జనంకు బయలుదేరే సమయంలో విద్యుత్ తీగల పట్ల జాగ్రత్త వహిస్తూ శాంతియుతంగా భక్తి శ్రద్ధలతో భక్తిగీతాలు ఆలపిస్తూ నిమజ్జనంకు బయలుదేరాలని కోరారు.